www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 127 సోమవారం, సెప్టెంబర్ 21, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ప్రతి ఇంటా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

**ప్రకృతితో మమేకమైన అభివృద్ధికే భవిష్యత్తు**

**గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు అడుగులు పడాలి**

**అభివృద్ధి ఆగకూడదు.. పర్యావరణానికి గాయం చేయకూడదు**

**బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభంలో సీఎం చంద్రబాబు**

**చంద్రబాబుకు మరో నగరం నిర్మించే అవకాశం: కర్ణాటక సీఎం డీకే**



**బెంగళూరు , సెప్టెంబర్ 20:** ప్రకృతికి ప్రాధాన్యమిస్తూ భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఇల్లూ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కేంద్రం కావాలని, అప్పుడే సాధారణ విద్యుత్ ఉత్పత్తిపై భారం తగ్గనుందని అన్నారు. ఆదివారం బెంగళూరులోని వైట్ ఫీల్డ్‌లో సంపూర్ణ పర్యావరణానికి అనుకూలమైన విస్టా స్పేసెస్ ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్మించిన 'ది ఎర్త్ సెంటర్' భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి ఎర్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక పని వాతావరణాన్ని సమన్వయం చేస్తూ ది ఎర్త్ సెంటర్‌ను నిర్మించారు. సుస్థిర నిర్మాణం, ప్రకృతి అనుసంధానం, రీ సైకిల్ చేసిన పదార్థాల వినియోగం వంటి అంశాలకు ఈ భవనంలో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ భవనం ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం చంద్రబాబు మిగతా2లో...



## ఓటు హక్కు తొలగింపుపై సుప్రీంకోర్టులో కీలక గణాంకాలు

**● పశ్చిమ బెంగాల్‌లో 38.2 లక్షల అప్పీళ్లలో 22.2 లక్షలు తొలగించిన ఓటర్లవే ● విచారణ పూర్తయిన కేసుల్లో 93 శాతం ఓటర్లను తిరిగి జాబితాలో చేర్చిన ట్రిబ్యునళ్లు : కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి**

**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 20:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సందర్భంగా తొలగించిన ఓటర్లలో 82 శాతం మంది తమ పేర్లను తిరిగి చేర్చాలని అప్పీల్ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం.. సుప్రీంకోర్టుకు తెలిపింది. ఎన్నికల జాబితా నుంచి పేర్ల తొలగింపు, తిరిగి చేర్పు ప్రక్రియపై కొనసాగుతున్న న్యాయపరమైన పరిశీలనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఎన్నికల సంఘం సమర్పించిన గణాంకాల ప్రకారం.. ప్రత్యేక ట్రైబ్యునళ్ల ముందు మొత్తం 38.2 లక్షల అప్పీళు దాఖలయ్యాయి. వీటిలో 22.2 లక్షల అప్పీళ్లు ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన నిర్ణయాలకు వ్యతిరేకంగా దాఖలైనవే. సవరణ ప్రక్రియలో తొలగించి విచారణకు ఉంచిన 27 లక్షల మంది ఓటర్లతో పోలిస్తే ఇది సుమారు 82 శాతానికి సమానం. మరోవైపు, ఓటర్లను జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ కనీసం 16.1 లక్షల అప్పీళ్లు దాఖలయ్యాయి. ఈ అప్పీళ్లను మిగతా2లో...

## అద్వానీ, జైశంకర్‌కు 'సర్' నోటీసులు

**ఎన్నికల కమిషనర్ సంధు, ఆర్మీ మాజీ చీఫ్ ద్వివేది, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు కూడా**

**జాబితాలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఎంపీ సిబల్ తదితర ప్రముఖులు**



2లో

## దళితుల భూమి ఒక్క అంగుళం తీసుకోం

**దళిత, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌దే...**

**ఆ భూములకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం**

**విషప్రచారాన్ని నమ్మొద్దు : రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 20:** దళిత, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దళితులకు సంబంధించిన అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోబోదని భరోసా ఇచ్చారు. దళితుల భూములకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తోందని తెలిపారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిగతా2లో...

## ఫామ్‌హౌస్‌ల్లో రేవ్ పార్టీలు, డ్రగ్స్ దందాలు

**● అజీజ్‌నగర్ అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు**

**● కేటీఆర్ లీజు డ్రామాలు, బినామీ ఆస్తుల బాగోతం**

**● కాంగ్రెస్ క్షేత్రస్థాయి పర్యటనలు..రాజకీయ ఉద్రిక్తతలు**



**మొయినాబాద్, సెప్టెంబర్ 20:** తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిందని, అజీజ్‌నగర్‌లోని పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో అనేక అక్రమాలు, రేవ్ పార్టీలు జరిగాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 'ఫామ్‌హౌస్ ఫైల్స్' నడుస్తున్నాయని, రంగనాయక సాగర్ నుంచి మొదలుపెట్టి ఎర్రవెల్లి, జన్వాడ, అజీజ్ నగర్ వరకు ఉన్న ఫామ్‌హౌస్‌ల బాగోతాలను ప్రజల మిగతా2లో...



2లో

## ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?: మంత్రి బండి

## కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోంది: హరీష్‌రావు



**హైదరాబాద్: సెప్టెంబర్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా మిగతా2లో...

## నేడు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్

**- 1500 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**- రేపు కాకినాడలో జనసేన ఎన్నికల సన్నాహక సమావేశం**



2లో

## నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత



**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆదివారం కొడంగల్‌లో నిర్వహించిన 'పాంచజన్య మిగతా2లో...

# ప్రతి ఇంటా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. నగరాలు పూర్తిగా కాంక్రీట్‌మయంగా మారాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే విధానం వస్తోందన్నారు. కాంక్రీట్ జంగిల్స్ నుంచి పర్యావరణహిత నిర్మాణాల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు అడుగులు వేయాలని సూచించారు. భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధి సాగాలని స్పష్టం చేశారు. **పర్యావరణ సమస్యలను అధిగమిద్దాం** వాతావరణ మార్పులతో కలిగే దుష్పరిణామాలు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్య కాదని, ఇప్పటికే మన ముందున్న సవాల్ అని చంద్రబాబు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. భవన నిర్మాణాల్లో నెట్ జీరో విధానాన్ని అవలంబించాలని, సోలార్ విద్యుత్తుకు ప్రాధాన్యమివ్వాలని, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. చెత్తను కంపోస్టుగా మార్చడంతోపాటు రీయూజ్ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని చెప్పారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ది ఎర్త్ సెంటర్ నిర్మాణం జరిగిందని కొనియాడారు. ఇలాంటి పర్యావరణహిత భవనాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు.

దశాబ్దాలుగా నగరాల అభివృద్ధి గ్రే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా సాగిందని... ఇకపై గ్రీన్ గ్రోత్, సర్క్యులర్ గ్రోత్, రీజనరేటివ్ గ్రోత్ విధానాలు అవసరమని సూచించారు. స్వచ్ఛమైన విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేలా భవనాలను రూపొందించాలని సూచించారు. ప్రతి ఇంటి పైకప్పును ఒక పవర్ ప్లాంట్‌గా మార్చవచ్చని, ప్రతి నీటి చుక్కను తిరిగి వినియోగించుకోవచ్చని, ప్రతి వ్యర్థ ప్రవాహాన్ని ఒక వనరుగా మార్చుకోవచ్చన్నారు. నీటిని, నేలను కాపాడటం అంటే సంపదను సృష్టించడమేనన్నారు. వ్యవసాయంలో జీరో బడ్జెట్ నేచరుల్ ఫార్మింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఇదే స్ఫూర్తిని పట్టణాభివృద్ధిలోనూ అవసరమని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ 'ది ఎర్త్ సెంటర్' ప్రాజెక్టును రూపొందించిన రఘువీర్ వీరమాచినేని, ప్రవీణ్‌కుమార్, విస్టా స్పేసెస్ బృందం, వెంకరమణన్ అసోసియేట్స్ ప్రతినిధుల్ని చంద్రబాబు అభినందించారు. **అమరావతి ల్యాండ్ పూలింగ్ అద్భుతం: డీకే ప్రశంసలు** మరావతిలో అమలుచేసిన ల్యాండ్ పూలింగ్ స్కీంపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసల వర్షం కురిపించారు. ది ఎర్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో వివిధ ప్రాంతాల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, కొత్త నగరాలు, కొత్త ప్రాంతాల అభివృద్ధికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ ప్రస్థానంలో ఎదురయ్యే ఇబ్బందులకు చంద్రబాబు అమలుచేసిన ల్యాండ్ పూలింగ్ స్కీం మార్గనిర్దేశం చేసిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌ను చంద్రబాబే తొలిసారి అమలుచేశారని ప్రశంసించారు. ఈ విధానాన్ని చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో భూములిచ్చిన వారిని భాగస్వాములను చేయడమనేది చాలా మంచి ఆలోచనగా పేర్కొన్నారు. చంద్రబాబు ముందుచూపు, నిబద్ధత కలిగిన నేత అని కొనియాడారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబుదే కీలక భూమిక అన్నారు. మరో అందమైన అమరావతి నగరం నిర్మించే అవకాశం ఆయనకు దక్కిందన్నారు. బెంగళూరు పరిధి దాటి అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ 1.4 కోట్ల మంది జనాభా ఉంటే... 1.3 కోట్ల వాహనాలు ఉన్నాయని చెప్పారు. ఇక్కడి రోడ్లను మరింత బలోపేతం చేయాల్సి ఉందన్నారు. దక్షిణ భారత్‌లో మేధస్సుకు కొదవలేదన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది కీలకమన్నారు. సంపూర్ణ పర్యావరణానికి అనుకూలమైన భవన నిర్మాణానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. విస్టా స్పేసెస్ జాయింట్ ఎండీ రఘువీర్ వీరమాచనేని, శ్వేత, రవికుమార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# దళితుల భూమి ఒక్క అంగుళం తీసుకోం

(మొదటి పేజీ తరువాయి)

పేదలు, దళితులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నో చారిత్రాత్మక మైన నిర్ణయాలను తీసుకుందని గుర్తు చేశారు. భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములిచ్చి ఆ భూమిపై హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూపంపిణీ, సుమారు రెండు లక్షల ఎకరాల పోడు భూములపై గిరిజనులకు హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు. **భూమిలేని పేదలకు హక్కులు కల్పించాం** భూమిలేని పేదలకు భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తామంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించారని విమర్శించారు. 'దళితులకు సంబంధించిన ఒక అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది' మంత్రి భరోసా ఇచ్చారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని స్పష్టం చేశారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. భూముల రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం చూపించామని వివరించారు. భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ... విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఫామ్‌హౌస్‌ల్లో రేవ్ పార్టీలు, డ్రగ్స్ దందాలు

(మొదటి పేజీ తరువాయి)

ముందుంచు తున్నామని తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ నేతలు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో పర్యటించి, ఫామ్‌హౌస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అజీజ్‌నగర్‌లోని ఆ ఫామ్‌హౌస్ అసైన్డ్ భూమి అని, 111 జీఓ పరిధిలో ఉన్న ఆ భూమిలో ఫామ్‌హౌస్ కట్టుకునే అధికారం రోహిత్ రెడ్డికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. కేటీఆర్ తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరోజు ఆగర్భ శ్రీమంతులం అంటారని, మరొక రోజు తమకు హైదరాబాద్‌లో ఇల్లు కూడా లేదని డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కేటీఆర్.. సత్యం రామలింగరాజు కంపెనీ భూముల్లో ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, నార్సింగిలో ఉంటున్నానని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో ఈగల్ ఫోర్స్ దాడులు చేసి ఏం జరిగిందో అందరికీ తెలుసని, అమెరికాలో చదువుకుని వచ్చి కేటీఆర్ తెలంగాణలో నేర్పిన సంప్రదాయం ఇదేనా అని ప్రశ్నించారు. ఈ ఏడాది మార్చిలో పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో పోలీసులు జరిపిన తనిఖీల్లో డ్రగ్స్ వ్యవహారం బట్టబయలైందని తెలిపారు. అక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించిన సమయంలో డ్రగ్స్ తాగినట్టు తేలిందని, పైలట్ రోహిత్ రెడ్డి తమ్ముడు రితేష్ రెడ్డి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాకు చెందిన కేదార్ అనే వ్యక్తికి రూ.25 లక్షలు చెల్లించారని ఆరోపించారు. ఆ తర్వాత ఆ కేదార్ 2025లో దుబాయ్‌లో డ్రగ్ ఓవర్ డోస్‌తో మరణించాడని తెలిపారు. నార్త్ ఇండియాకు చెందిన ఆ వ్యక్తులతో వారికి ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లను డ్రగ్స్, రేవ్ పార్టీలకు అడ్డాలుగా మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తన ఫామ్‌హౌస్‌ను ప్రదీప్ రెడ్డి పేరు మీద రాయించి, ఆ భూములను తన భార్య, అత్త కుటుంబ సభ్యుల పేర్ల మీద మార్చుకున్నారని ఆరోపించారు. ఫామ్‌హౌస్ దందాల అసలు బాగోతం తెలంగాణ ప్రజలకు తెలియాలనే తాము క్షేత్రస్థాయి పర్యటనలకు వచ్చామని స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని ఫామ్‌హౌస్‌ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకుల అసలు బండారం త్వరలోనే ప్రజల ముందు పూర్తిగా బయటపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు. **మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసుల బందోబస్తు** షాబాద్ మండలం మద్దూర్ గ్రామ శివారులోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసులు ఆదివారం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్కడికి వస్తారన్న సమాచారంతో ఇన్‌స్పెక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో పోలీసులు ఫామ్‌హౌస్ వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహించారు. అయితే ఈ సమయంలో కాంగ్రెస్ నేతలు ఎవరూ అక్కడికి రాకపోవడంతో పోలీసులు తిరిగి షాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు.

# ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?: మంత్రి బండి

**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** కాంగ్రెస్ నేతలు కెసిఆర్ ఫాంహౌస్ భూముల సందర్శనకు వెళ్లడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. "ఫాంహౌస్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?.. అధికార పార్టీ నేతలు అక్కడికి వెళ్లడమేంది?.. ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి వెళ్లే అధికారం కాంగ్రెస్ నేతలకు ఎవరిచ్చారు?.. ఫాంహౌస్‌లో సర్కార్ భూములుంటే తక్షణమే వాటిని స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది.. ఆ విషయాన్ని వదిలేసి ఈ రాజకీయ డ్రామాలేంది?" అని మండి పడ్డారు. కెసిఆర్ కుటుంబం, బిఆర్ఎస్ నేతలు రూ.లక్ష కోట్ల భూదోపిడీ చేసినట్లు ఆధారాలుంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు భయపడి కాంగ్రెస్ పార్టీ అనర్హత కేసులో స్టే కోసం సుప్రీంకోర్టుకు వెళ్లిందని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికలొస్తే కాంగ్రెస్‌ను రాజకీయ ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ట్రైసైకిల్స్, ఫాగ్ మిషన్స్ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్‌లో చెత్త సేకరణ కోసం ప్రతి డివిజన్‌కు ఒక ట్రై సైకిల్‌ను మున్సిపల్ సిబ్బందికి అందజేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ఫాగ్ మిషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నా మన్నారు. రూ.17 కోట్లతో బయోమైనింగ్ పనులకు టెండర్లు మొదలు కాబోతున్నాయన్నారు. రూ.80 యూసీఎఫ్ నిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులు చేపట్టబోతున్నామన్నారు. 16 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులను ప్రారంభించబో తున్నామన్నారు. కాంగ్రెస్ నేతల ఫాంహౌజ్ సందర్శన పెద్ద జోక్ అని అన్నారు. ప్రైవేట్ భూములను సందర్శించడానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులకు అధికారం ఎక్కడిదన్నారు. ఫాంహౌస్‌లో ప్రభుత్వ భూములుంటే అధికారులను పంపి స్వాధీనం చేసుకోవాలని, వాటికి సంబంధించిన ఆధారాలను సిఎం బయటపెట్టాలన్నారు. 22ఏ జాబితాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు 22ఏను తమకు అనుకూలంగా వాడుకున్నారన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లిందన్నారు. ఉప ఎన్నికలో పోటీ బిజెపి, బిఆర్ఎస్ మధ్యనే ఉంటుందన్నారు. కాంగ్రెస్‌ను జనం అసహ్యించుకుంటున్నారన్నారు. దానం నాగేందర్ తనను తాను ఖైరతాబాద్ వినాయకుడితో పోల్చుకోవడం ఆశ్చర్యమన్నారు. వినాయుడిని చివర్లో నిమజ్జనం చేస్తారనే విషయాన్ని దానం నాగేందర్ గుర్తుంచుకొని జాగ్రత్త పడితే మంచిదన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను రాజకీయ నిమజ్జనం చేయడం తథ్యమన్నారు.

# ఓటు హక్కు తొలగింపుపై సుప్రీంకోర్టులో కీలక గణాంకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరు దాఖలు చేశారనే విషయాన్ని ఎన్నికల సంఘం స్పష్టంగా వెల్లడించలేదు. **విచారణ పూర్తయిన కేసుల్లో 93 శాతం చేర్పులు**మొత్తం 38.2 లక్షల అప్పీళ్లలో సుమారు 1.2 లక్షల కేసులను మాత్రమే అప్పటికి ట్రైబ్యునళ్లు పరిష్కరించాయి. అంటే మొత్తం అప్పీళ్లలో 3.1 శాతం కేసులపై మాత్రమే నిర్ణయం వెలువడింది. ఏప్రిల్‌లో ట్రైబ్యునళ్లు అప్పీళ్ల విచారణ ప్రారంభించాయి. కోర్టుకు సమర్పించిన అనుబంధ గణాంకాల ప్రకారం.. విచారణ పూర్తయిన అప్పీళ్లలో 93 శాతం కేసుల్లో ఓటర్లను తిరిగి ఎన్నికల జాబితాలో చేర్చారు. **లక్షలాది ఓటర్లపై సవరణ ప్రభావం** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టారు. ఫిబ్రవరిలో విడుదలైన తుది జాబితాలో తొలుత 61 లక్షలకుపైగా ఓటర్ల పేర్లు చేర్చబడలేదు. అనంతరం అనుబంధ జాబితాలు, విచారణ ప్రక్రియ ద్వారా సుమారు 60 లక్షల అనుమానాస్పద, పెండింగ్ కేసులను పరిశీలించే ప్రక్రియ కొనసాగింది. ఏప్రిల్ 6 నాటికి సుమారు 91 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడ్డాయని నివేదికలు పేర్కొన్నాయి. ఇది సవరణ ప్రారంభానికి ముందు ఉన్న పశ్చిమ బెంగాల్ మొత్తం ఓటర్ల సంఖ్యలో దాదాపు 11.9 శాతం. దేశవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో తొలగింపుల ప్రభావం ఎన్నికల ఫలితాలపై పడిందా అనే అంశంపైనా పలు విశ్లేషణలు వెలువడ్డాయి.

# అద్వానీ, జైశంకర్‌కు 'సర్' నోటీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా ఎన్నికల సంఘం పలువురు పౌరులతో పాటు ప్రముఖుల పేర్లను ఎడాపెడా తొలగించడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రధాన లక్ష్యంగా 'సర్' నిర్వహించాల్సి ఉండగా, అది పూర్తిగా దారితప్పుతున్నట్టు కనిపిస్తున్నది. తాజాగా సాక్షాత్తూ ఎన్నికల కమిషనర్ ఎస్ఎస్ సంధు, కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్, ఆయన భార్య క్యోకో జైశంకర్, బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి 'సర్' నోటీసులు జారీ అయ్యాయి. వీరు కాక, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, అతని కుటుంబ సభ్యులు, సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్, అతని కుటుంబం, ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, అతని భార్య, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి రంజన దేశాయ్, కుటుంబ సభ్యులు, ఎంపీ కపిల్ సిబల్, కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ఈ జాబితాలో ఉన్నారు. వీరు కాక ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్, అతని కుటుంబ సభ్యులు, అద్వానీ కుమార్తె ప్రతిభా అద్వానీకి కూడా ఈసీ ఇప్పటికే నోటీసులు అందజేసింది. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ప్రకాశ్ రాజ్, ఎంపీ రాఘవ్ చద్దా, న్యూఢిల్లీ ఎంపీ బాన్సురి స్వరాజ్, బీజేపీ ఢిల్లీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర కుమార్ సచ్‌దేవా తదితరులకు నోటీసులు జారీ అవ్వడం వివాదాస్పదమైంది.

# నేడు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్

**పిఠాపురం, సెప్టెంబర్ 20:** కేరళంలో చికిత్స అనంతరం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గానికి రానున్నారు. సోమ, మంగళవారాల్లో ఈ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడంతో పాటు రూ.1500 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంగళవారం పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం ఆవరణలో నిర్వహించే బహిరంగ సభలో పవన్ ప్రసంగిస్తారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోంది: హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు.

# నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత

(మొదటి పేజీ తరువాయి)

సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.."నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే కొడంగల్ వచ్చానని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, రాష్ట్రంలో విద్యా బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

# తెలంగాణలో 13 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు..

**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** తెలంగాణలో విద్యార్థులకు దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 22 వరకు 13 రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. అక్టోబర్ 23న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈ సెలవులు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు వర్తిస్తాయి. సెలవులకు ముందు అక్టోబర్ 1 నుంచి 9 వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

# ఈ నెల 22 నుంచి రైతు రిజిస్ట్రేషన్..

**హైదరాబాద్ సెప్టెంబర్ 20:** రాష్ట్రంలో రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) ప్రక్రియను వేగవంతం



చేసేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించ నున్నారు. రైతులు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసే శిబిరాలకు హాజరై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. అగ్రిస్టాక్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతులకు పలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపింది. విత్తనాలు, పత్తి, మొక్కజొన్న తదితర పంటల కొనుగోళ్లకు, ఎరువుల విక్రయాల కోసం, బ్యాంకుల ద్వారా రుణాల పొందేందుకు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సేవలు పొందేందుకురైతు ఐడీ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ కోసం రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, భూమి వివరాలు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ వంటి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులు తమకు కేటాయించిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఇఓ) వద్ద లేదా సంబంధిత సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 22 నుంచి - 30 వరకు గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఫార్మర్ ఐడీ నమోదు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# భూపాలపల్లి జిల్లా టేకుమట్ల వైన్స్‌ల ఆగడాలకు అడ్డూ అదుపూ లేదా?

- ఒకచోటే ఎమ్మార్పీ.. మరోచోట బెల్ట్ షాపులకే విక్రయాలంటూ ఆరోపణలు
- రాత్రి 7 గంటలకే షాపులు బంద్.. అదనపు ధరలకు మద్యం కొనాల్సిన పరిస్థితి
- మద్యం నాణ్యతపైనా అనుమానాలు అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు




**టేకుమట్ల,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( పీపుల్స్ న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోని మద్యం దుకాణాల వ్యవహారంపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలానికి రెండు వైన్స్ షాపులు కేటాయించగా.. ఒక దుకాణంలో మాత్రమే ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయిస్తున్నారని, మరో దుకాణంలో సాధారణ వినియోగదారులకు విక్రయాలు జరపకుండా కేవలం బెల్ట్ షాపుల నిర్వాహకులకే మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రాత్రి 7 గంటలకే షాపులు మూసివేత?**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లో నిర్వహించాల్సి ఉండగా.. టేకుమట్లలో వైన్స్ షాపులు రాత్రి 7 గంటలకే మూసివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రోజంతా కష్టపడి పనిచేసే రైతులు, కార్మికులు సాయంత్రం మద్యం కొనుగోలు చేసేందుకు వైన్స్‌కు వెళితే షాపులు మూసివేసి ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.దీంతో గత్యంతరం లేక బెల్ట్ షాపులను ఆశ్రయించాల్సి వస్తోందని, అక్కడ క్వార్టర్ సీసాపై సుమారు రూ.40 వరకు అదనంగా చెల్లించాల్సి వస్తోందని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఫలితంగా తమ సంపాదనలో గణనీయమైన మొత్తం అదనపు ధరలకే వెచ్చించాల్సి వస్తోందని అంటున్నారు.

**మద్యం నాణ్యతపై అనుమానాలు**
ఇక టేకుమట్లలో విక్రయిస్తున్న కొన్ని మద్యం సీసాల సీళ్ల విషయంలోనూ వినియోగదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డిపోల నుంచి మద్యం సరఫరా చేసే సమయంలో సీసాలకు పకడ్బందీగా సీల్ ఉంటుందని, అయితే ఇక్కడ కొన్ని సీసాల మూతలు లూజ్‌గా ఉన్నట్లు కనిపిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు.అలాంటి మద్యం సేవించిన తర్వాత తలనొప్పి, కాళ్లు చేతులు లాగినట్లు అనిపించడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొందరు వినియోగదారులు చెబుతున్నారు. అయితే మద్యం కల్తీ అవుతుందనే ఆరోపణలపై సంబంధిత అధికారులు శాస్త్రీయంగా పరీక్షలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**
టేకుమట్లలో మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి వైన్స్ షాపులను తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. దుకాణాల నిర్వహణ సమయాలు, ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా? బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా జరుగుతోంది? సీసాల సీళ్లలో ఏమైనా అవకతవకలు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.మద్యం విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం నాణ్యతపై అనుమానాలు ఉంటే నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి టేకుమట్ల మద్యం దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారా.. లేక ఆరోపణలు ఇలాగే కొనసాగుతాయా అనేది వేచి చూడాలి.!

# 30 మంది లబ్ధిదారులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

- వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ కూర వెంకట రాజిరెడ్డి



**టేకుమట్ల.సెప్టెంబర్ 20**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 30 మంది లబ్ధిదారులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను గ్రామ సర్పంచ్ కూర వెంకట రాజిరెడ్డి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా కార్మికులకు అనేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.వివాహ కానుక,మాతృ ప్రయోజనం,ప్రమాద సహాయం,సహకార సహాయం,వైకల్య సహాయ పరికరాలు,సహజ మరణం సంభవించినప్పుడు అంత్యక్రియల ఖర్చులు, నైపుణ్య శిక్షణ,అభివృద్ధి శిక్షణ వంటి పలు ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులు,వివిధ రంగాలకు చెందిన కార్మికులు 18 నుంచి 59 సంవత్సరాల లోపు ఉన్నవారు లేబర్ ఇన్సూరెన్స్‌కు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.కార్మికులకు ఆర్థిక భద్రత,ఆరోగ్య భద్రత కల్పించడంలో ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి రాకేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింబా (కె) గ్రామంలో గణనాథునికి పూజలు నిర్వహించిన సర్పంచ్ గీతా -మహేందర్, వీడీసీ సభ్యులు..



**ముధోల్(కుంటాల), సెప్టెంబర్ 20**
మండలంలోని లింబా (కె) గ్రామం అన్ని రంగాల్లో సుభిక్షంగా విలసిల్లాలని, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మహా గణపతికి ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ గీత - మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి కమిటీ సభ్యులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.పూజా కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ (ఏబజ) చైర్మన్ సాయినాథ్, సభ్యులు శ్రీకాంత్, క్యాషియర్ సాయి నాథ్, ముత్యం రెడ్డి, జలపతి రెడ్డి (టీచర్), వార్డు మెంబర్ కట్కం మహేష్ మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

# ములుగు జర్నలిస్టులకు దసరా కానుక

- ఇంటి స్థలాల కేటాయింపునకు మంత్రి సీతక్క హామీ
- మాట నిలబెట్టుకుంటానని విలేకరులకు అభయం



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క దసరా కానుక ప్రకటించారు. దశాబ్దాలుగా సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ రాబోయే దసరా నాటికి ఇంటి స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సీతక్క ఆత్మీయంగా మాట్లాడారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలను ఆమె అభినందించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఇంటి స్థలాల సమస్యను జర్నలిస్టులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సీతక్క సానుకూలంగా స్పందించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం తన బాధ్యత అని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పకు ండా నిల బెట్టుకుంటానని, దసరా పండుగ నాటికి అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఇంటి స్థలాలు దక్కేలా చూస్తానని స్పష్టం చేశారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతక్క తెలిపారు. ప్రజాపాలనలో జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని చెప్పారు. ములుగు జర్నలిస్టుల చిరకాల సమస్యపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడంపై జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్‌లో ఘనంగా అన్నదానం

- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో 500 మందికి పైగా భక్తులకు భోజనం
- సాగర్‌గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం



**జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 20 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ప్రగతినగర్ రోడ్ నంబర్ 10లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏడో రోజు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాగర్‌గౌడ్ స్వగృహం వద్ద మధ్యాహ్నం 12 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు భీమయ్యగౌడ్, చంద్రమౌళి ప్రారంభించారు.సాగర్, సంధ్య, సాయి హేమంత్‌గౌడ్, సాయి మణికంఠగౌడ్, వినయ్‌కుమార్, రాజేందర్, రాకేష్, సారయ్య, శారద, రాజేష్‌గౌడ్, చందన, శ్యామ్, లక్ష్మి, రిషి, గౌతమి, శంకర్, పద్మ, ఈశ్వర్, సరిత, కళావతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 500 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, లక్ష్మి, అభిషేక్‌గౌడ్ సేవలు అందించారు.

# ప్రమాదవశాత్తు కుంటలో పడి ఇద్దరు బాలికలు మృతి







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( పీపుల్స్ న్యూస్)**
కాసిం దేవి పేట చెందిన ఎండి అంజద్, వయస్సు 46సం,, ఇద్దరు కూతుర్లను ఆదివారం సెలవు రోజు కావడంతో కులం వద్దకు తీసుకెళ్లడం జరిగింది, తల్లిదండ్రులు దూరంగా ఉండడంతో పక్కనే ఉన్న రహీం కుంటను చూడడానికి వెళ్లి ముందుగా ప్రమాదవశాత్తు చిన్న కూతురు ఎండి ఆసియా వయస్సు: 10 సంవత్సరాలు, కుంట లో పడడంతో కాపాడడానికి వెళ్లిన పెద్ద కూతురు ఎండి సమ్యున్ ,వయస్సు 18 సంవత్సరాలు, కూడా ప్రమోదానికి గురై కుంట లో పడి చనిపోవడం జరిగింది. మృతుల ఇద్దరిని శవ పంచనామా నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది .

# గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**కాంగ్రెస్ ఇంచార్జి నారాయణరావు పటేల్‌కు లింభా(కె) సర్పంచ్ వినతి**



ముధోల్(కుంటాల), సెప్టెంబర్ 20
మండల పరిధిలోని లింభా(కె) గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ శ్రీ ఎస్.గీత-మహేందర్.. ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై వారు సుదీర్ఘంగా చర్చించారు.గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అలాగే డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం వంటి ఇతర మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేయాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు.నిధుల కొరత వల్ల నిలిచిపోయిన పనులను వేగంగా పూర్తి చేసేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన నారాయణరావు పటేల్ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి,నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శంకర్ చంద్రే కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ఊరట:'తైబజార్' వసూళ్ల నిలిపివేత.. భైంసా మున్సిపాలిటీ కమిషనర్



ముధోల్(భైంసా),సెప్టెంబరు 20 :
పట్టణంలోని చిరు వ్యాపారులు,వీధి వ్యాపారులకు మున్సిపల్ యంత్రాంగం పెద్ద ఊరటనిచ్చింది. రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే వారి నుంచి ఎలాంటి 'తైబజార్' (సంత పన్ను) వసూలు చేయవద్దని, వ్యాపారులు కూడా ఎవరికీ రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని మున్సిపల్ కమిషనర్ లింగయ్య స్పష్టం చేశారు.గతంలో కుదుర్చుకున్న తైబజార్ అగ్రిమెంట్‌ను మున్సిపాలిటీ అధికారికంగా రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సదరు కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. కోర్టు తుది తీర్పు వచ్చే వరకు చిరు వ్యాపారులు ఎలాంటి తైబజార్ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారులను ఇబ్బంది పెట్టినా లేదా అక్రమంగా వసూళ్లకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ లింగయ్య హెచ్చరించారు. మున్సిపల్ ఆదేశాల నేపథ్యంలో స్థానిక వీధి వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిమజ్జనానికి పటిష్ఠ బందోబస్తు: ఎస్పీ జానకి షర్మిల



ముధోల్,సెప్టెంబరు 20
వినాయక నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని రకాల పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసిందని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల తెలిపారు.ఆదివారం ముధోల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా వినాయక శోభాయాత్రలు సజావుగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగేందుకు వీలుగా ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే పోలీసులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న భైంసా ఏఎస్పీ సాయికిరణ్ మాట్లాడుతూ.., సబ్ డివిజన్ పరిధిలో నిమజ్జన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్రల మార్గాల్లో ముందస్తు నిఘా ఉంచామని చెప్పారు.
స్థానికంగా భద్రతా ఏర్పాట్లు, రూట్ మ్యాప్‌లను ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బి.పర్సిస్ ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఆరు మూగజీవాలు బలి

**నిర్మల్ మండలంలోని కౌట్ల (కే)లో విషాదం.. కన్నీరుమున్నీరవుతున్న రైతులు**



ముధోల్ (నిర్మల్ రూరల్), సెప్టెంబరు 20
మండలంలోని కౌట్ల (కే) గ్రామ పరిధిలో ఆదివారం చోటుచేసుకున్న ఒక విషాద ఘటనలో పిడుగుపాటుకు గురై ఆరు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతులు తమ గేదెలను మేత కోసం సమీప ప్రాంతానికి తోలుకెళ్లారు.మధ్యాహ్న సమయంలో అకస్మాత్తుగా వాతావరణం మారిపోయి భారీ వర్షం ప్రారంభమైంది. దీంతో ఉరుములు, మెరుపుల నుంచి రక్షణ కోసం మేతకు వెళ్లిన గేదెలను కాపరులు సమీపంలోని ఒక పెద్ద చెట్టు కిందకు చేర్చారు. ఈ క్రమంలో ఒక్కసారిగా తీవ్రస్థాయిలో పిడుగు పడటంతో, చెట్టు కింద ఉన్న ఆరు గేదెలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి.తమ జీవనాధారమైన మూగజీవాలు కళ్లెదుటే మరణించడంతో బాధిత రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఒక్కో గేదె విలువ వేల రూపాయల్లో ఉంటుందని, ఈ నష్టంతో తాము కోలుకోలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు

# లక్ష్మీదేవి పేట పట్వారిపల్లిలో కరెంట్ కోతల కలకలం!

- వేలాడుతున్న విద్యుత్ తీగలు... పట్టించుకోని అధికారులు!
- ఫోన్ చేసినా స్పందన కరువు.. గ్రామస్తుల సహనం నశిస్తోంది














ములుగు జిల్లా ప్రతినిధి జిల్లా, సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట పట్వారిపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా పరిస్థితి అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్తుల ప్రకారం.. త్రీఫేస్ విద్యుత్ ఉదయం 6 గంటలకు నిలిచిపోయి 7-8 గంటలకు వస్తుంది సాయంత్రం 5 గంటలకి పోతుంది. దీంతో విద్యుత్‌పై ఆధారపడిన కుటుంబాలు, రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
రోడ్డు పక్కనే వేలాడుతున్న తీగలు.. ప్రమాదం పొంచి ఉందా?
పట్వారిపల్లి గ్రామం ప్రారంభంలోనే విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. రహదారి పక్కనే ఇలాంటి తీగలు వేలాడుతున్నప్పటికీ సంబంధిత సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

**చెప్పినా వినరా? ఫోన్ చేసినా ఎత్తరా?**
విద్యుత్ సమస్యపై పలుమార్లు సమాచారం ఇచ్చినా ఏఈ డిఈ ఇంతకు క్రింది స్థాయి సిబ్బంది స్పందించడం లేదని అలాగే లక్ష్మీదేవి పేట సబ్ స్టేషన్ లో ఐదు సంవత్సరాల నుండి ఇప్పటివరకు లైన్మెన్ లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామ సర్పంచ్, కార్యదర్శికి కూడా సమస్యను పదేపదే తెలిపినా పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**ప్రజల భద్రత కంటే ఇంకేమి ముఖ్యం?**
ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు ఎందుకు ఇంత అలసత్వం ప్రదర్శిస్తున్నారు? ప్రజల సమస్యలతో పాటు విద్యుత్ తీగల భద్రతపై కూడా తక్షణమే దృష్టి పెట్టాలి అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల దృష్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపైనే ఉండాలని, ఇతర ఆరోపణలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

**వినాయక చవితి వేళైనా మేల్కొంటారా?**
ప్రస్తుతం వినాయక పండుగ సందర్భంగా గ్రామంలో ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండుగ వేళ ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

**హెడ్ ఆఫీస్ ముందు ధర్నాకు సిద్ధం!**
ఇక సమస్యను వెంటనే పరిష్కరించకపోతే విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకముందే అధికారులు మొద్దు నిద్ర వీడి, గ్రామంలోని విద్యుత్ తీగలను పరిశీలించి మరమ్మతులు చేపట్టి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
కరెంట్ కోతలు ఆపండి.. వేలాడుతున్న తీగలను సరిచేయండి.. ప్రమాదం జరిగాక మేల్కొనే పరిస్థితి రానివ్వకండి అదేవిధంగా లక్ష్మీదేవి పేట సబ్ స్టేషన్కు లైన్మెన్ వేయగలరని అంటూ లక్ష్మీదేవి పేట పట్వారిపల్లి ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు

# రామప్ప దేవాలయంను సందర్శించిన అమెరిక దేశస్తులు

(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( పీపుల్స్ న్యూస్)
మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని ఆదివారం అమెరికా దేశానికి చెందిన నోరా మాట్లండ్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు, శ్రీకాంత్, బద్రు, దశరథ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.





# గణేష్ నిమజ్జన వేడుకలకు పిల్లలు దూరంగా ఉంచాలి

- పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- వెంకటాపూర్ ఎస్.ఐ చల్లా రాజు

ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఖాసీందేవీపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం విషాద ఘటన చోటు చేసుకుంది. కాశిందేవిపేట గ్రామ శివారులో గల నీటి గుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన నేపథ్యంలో వెంకటాపూర్ ఎస్.ఐ చల్ల రాజు వెంకటాపూర్ మండల ప్రజలకు, తల్లిదండ్రులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్.ఐ చల్ల రాజు మాట్లాడుతూ... ఇటీవల కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు, గుంటలు నీటితో నిండి ప్రమాదకరంగా



మారాయని తెలిపారు. పిల్లలు ఆటల కోసం, ఈత కోసం అలాంటి ప్రాంతాలకు వెళ్లడం చాలా ప్రమాదకరమని అన్నారు.పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని,ఒంటరిగా చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా చూడాలని పేర్కొన్నారు. నిమజ్జనాలు జరుగుతున్న నేపథ్యంలో పిల్లలను, యువకులను చెరువుల వద్దకు తీసుకెళ్లవద్దని,నీటి లోతు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.వ్యవసాయ పొలాల్లో తవ్విన నీటి గుంతలు, ఇసుక గుంతల వద్దకు పిల్లలను వెళ్లనీయవద్దని,పై నుంచి సాధారణంగా కనిపించినా లోపల లోతు ఎక్కువగా ఉంటుందని సూచించారు.పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్.ఐ చల్ల రాజు పేర్కొన్నారు.

# దసరా సెలవులు, వినాయక నిమజ్జనం వేళ పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

## ములుగు జిల్లా పోలీసులు

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**
రానున్న దసరా సెలవులు మరియు వినాయక నిమజ్జన వేడుకల నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజలకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు జిల్లా పోలీస్ శాఖ పలు కీలక సూచనలు, భద్రతా మార్గ దర్శకాలను జారీ చేసింది. పండుగ సంబరాలు విషాదాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. గతంలో జరిగిన కొన్ని దురదృష్టకర సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా నీటి వనరుల వద్ద ప్రమాదాలు జరగకుండాకింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది:

**ముఖ్య సూచనలు భద్రతా నియమాలు**
నీటి వనరులకు పిల్లలను దూరంగా ఉంచాలి:
సెలవుల వేళ పిల్లలు సరదాగా ఈత కోసమని లేదా ఆటల కోసమని చెరువులు, కుంటలు, వాగులు, కాల్వలు, బావుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలి. ఈత వచ్చినా సరే, తెలియని లోతు మరియు బురద వల్ల ప్రాణాపాయం పొంచి ఉంటుంది.

**పొలాలు, వాగుల వద్ద పని నిమిత్తం వెళ్లేటప్పుడు:**
వ్యవసాయ పొలాల వద్దకు లేదా బట్టలు ఉతకడానికి/ ఆరేయడానికి వాగులు, చెరువుల వద్దకు వెళ్లే సమయంలో వెంట ఉండే చిన్నపిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. పెద్దల సమక్షం లేకుండా వారిని నీటి ఒడ్డున వదిలివేయకూడదు.

**వినాయక నిమజ్జనం వద్ద ప్రత్యేక జాగ్రత్తలు**
గణేష్ నిమజ్జన శోభాయాత్రలు, ఊరేగింపుల్లో పిల్లలను తీసుకెళ్లేటప్పుడు వారిని ఒంటరిగా వదలరాదు. రద్దీలో పిల్లలు తప్పిపోకుండా వారి జేబులో తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు రాసిన చీటీని ఉంచాలి. పిల్లలను నిమజ్జన వేదికలు, చెరువు గట్లపైకి, లోతైన నీటి ప్రాంతాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దు. నిమజ్జనం చేసేటప్పుడు కేవలం నిర్వాహకులు, నియమించబడిన వాలంటీర్లు మాత్రమే క్రేన్లు లేదా ప్రత్యేక పద్ధతుల ద్వారా నిమజ్జనం పూర్తి చేయాలి.

**ఉత్సాహంతో నీటిలోకి దిగే యువకులు, బాలురను పెద్దలు వెంటనే వారించాలి.**
విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అప్రమత్తత నిమజ్జన ఊరేగింపుల సమయంలో డీజేలు, పెద్ద వాహనాలపై వెళ్లేవారు రోడ్లపై వేలాడే విద్యుత్ తీగలతో జాగ్రత్తగా ఉండాలి. చిన్నారులు ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాలను తాకకుండా చూడాలి.
అత్యవసర సమాచారం
చెరువులు, కుంటల వద్ద ఎవరైనా పిల్లలు ఒంటరిగా కనిపించినా లేదా ప్రమాదకర పరిస్థితులు తలెత్తినా వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి."పండుగ ఆనందాలు ప్రతి ఇంటా వెల్లివిరియాలి. చిన్న అజాగ్రత్త కూడా కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగల్చకుండా ప్రతి తల్లిదండ్రులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి." జిల్లా పోలీస్ యంత్రాంగం, ములుగు.

# అక్కాచెల్లెళ్ల మృతిపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి

- కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శ



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**
ములుగు మండలం కాశీందేవిపేటలో నీటికుంటలో పడి మృతి చెందిన అహ్మద్ పాషా కుమార్తెలు సమ్యాన్, ఆసియా కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫోన్‌లో పరామర్శించారు. ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ఆస్పత్రిలో మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నీటి కుంటలో పడి చనిపోయిన అక్క చెల్లెల మృతదేహాలకు నివాళులు అర్పించిన

- ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**
ములుగు మండలం కాశీందేవిపేట గ్రామానికి చెందిన అహ్మద్ పాషా పొలం పనుల్లో ఉండగా వారి ఇద్దరు కుమార్తెలు సమ్యాన్, ఆసియా ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి చనిపోయారు వారి మృతదేహాలు పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ వారి మృతదేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి మంత్రి సీతక్క అండగా ఉంటారని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ప్రమాద ఘటన తెలుసుకున్న మంత్రి సీతక్క ఇద్దరు పిల్లలను కోల్పోయిన అహ్మద్ పాషా తో ఫోన్లో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పి ఓదార్చారువారి వెంట ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్రి రాజు యాదవ్,నాయకులు లక్కీ, అజ్జు,గూడెపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# గణనాథుడి సేవలో ఆవుల రవీందర్ రెడ్డి

-- వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



**బాలానగర్ సెప్టెంబర్ 21 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక చవితి ఉత్సవాలు బాలానగర్ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఫూల్‌బాగ్ కాలనీ, అంబికా కాలనీ, ఫిరోజ్‌గూడ, జింకలవాడ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వివిధ వినాయక మండపాలను మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన శ్రీ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నాలు తొలగించి ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవాల సందర్భంగా భక్తులు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. భక్తి భావంతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతాయని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, పెద్ద సంఖ్యలో గణనాథుడి ఆశీస్సులు పొందారు. మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది.

# గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు

- ఊరేగింపు సమయంలో హై టెన్షన్ వైర్లకు తగలకుండా పోలీసు వారు ఇచ్చిన నిర్ణత రూట్ లో మాత్రమే విగ్రహాలను తీసుకురావాలి
- డీజే లకు అనుమతి లేదు
- మైక్ ల అనుమతి కోసం ఏటూరునాగారం ఎ ఎస్ పి నందు ములుగు సబ్ డివిజన్ వారు ములుగు డిఎస్పి నందు అనుమతి పొందగలరు
- తాగి వాహనాలు నడపరాదు
- జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లాలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ కె. సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్ తెలిపారు.నిమజ్జన కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు, విగ్రహాల ఊరేగింపులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు.నిమజ్జన ప్రాంతాల్లో చెరువులు, వాగులు, కాలువలు, ఇతర నీటి వనరుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా భక్త మండలి వారు,ఈత రాని వారు నీటిలోకి వెళ్లవద్దని సూచించారు. చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకువచ్చే తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.నిమజ్జనం కోసం వచ్చే వాహనాలను నిర్దేశించిన మార్గాల్లోనే నడపాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఊరేగింపు సమయంలో డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల విషయంలో నిబంధనలు పాటించాలని, బాణాసంచా కాల్చరాదు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని తెలిపారు అదేవిధంగా విద్యుత్ హైటెన్షన్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ప్రమాదకర ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలకు విగ్రహాలు లేదా ఇతర వస్తువులు తగలకుండా పోలీసులు నిర్ధారించి అనుమతించబడిన దారిలో మాత్రమే తీసుకురావాలని సూచించారు.గణేశ్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని, ప్రజలు పోలీసులకు సహకరిస్తే నిమజ్జన కార్యక్రమాలను మరింత ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించవచ్చని ఎస్పీ తెలిపారు.ములుగు జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ గణేశ్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేశ్ నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించగలమని, ములుగు జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ఫతేనగర్ గణనాథుడి సేవలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

-- వినాయక నవరాత్రుల్లో వివిధ మండపాల్లో ప్రత్యేక పూజలు..
- -- భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పండాల

**బాలానగర్ సెప్టెంబర్ 21 ( పీపుల్స్ న్యూస్)**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన శ్రీ గణనాథుడికి



ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందారు. అనంతరం మండపాల నిర్వాహకులు, భక్తులతో ముచ్చటించి వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. వినాయక చవితి ప్రజలందరినీ భక్తి, ఐక్యత, సోదరభావంతో ఒకచోటికి చేర్చే పవిత్ర పండుగ అని అన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. వివిధ మండపాల వద్దకు మాజీ కార్పొరేటర్ చేరుకున్న సందర్భంగా నిర్వాహకులు, స్థానికులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, గణనాథుడి ఆశీస్సులు తీసుకున్నారు. మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది

# ఎ.ఐ.ఏ.వై.ఎస్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సన్నాహాలు ముమ్మరం

-- ఈ నెల 27న నూతన తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నిక
--- గ్రేటర్ హైదరాబాద్‌కు మూడు విభాగాలు.........



**బాలానగర్ సెప్టెంబర్ 21 ( పీపుల్స్ న్యూస్)**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఏ.వై.ఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్‌లోని రెడ్‌హిల్స్‌లో ఉన్న రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 27న నిర్వహించనున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో నాయకులు విస్తృతంగా చర్చించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి వివిధ బాధ్యతలను సంఘం నాయకులు, కార్యకర్తలకు అప్పగించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, పూర్తి వివరాలను రాష్ట్ర కమిటీకి అందించాలని జిల్లా కమిటీలకు సూచించారు. ఈ నెల 27న జరగనున్న స్వర్ణోత్సవ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన తెలంగాణ రాష్ట్ర కమిటీని ఎన్ను కోనున్నట్లు నాయకులు తెలిపారు. అదే విధంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు విభాగాలుగా విభజించి సైబరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ నగర విభాగాలకు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించనున్నట్లు వెల్లడించారు. సంఘాన్ని 1977లో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకులతో పాటు, సంస్థ అభివృద్ధికి అనేక సంవత్సరాలుగా సేవలందించిన ప్రముఖులను స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఘనంగా సన్మానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో సంఘం చేపట్టిన కార్యక్రమాలను, భవిష్యత్‌లో నిర్వహించాల్సిన కార్యాచరణను కూడా ఈ సందర్భంగా చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ సమన్వయకర్త ఎస్. వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్క నాగరాజు, దాసరి ప్రభు, దుప్పడ అప్పలరాజు, గ్రేటర్ నాయకులు మంజుల, శాతిరి వినయ్ కుమార్, తల్లరి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడిపై లైంగిక దాడి ఆరోపణలు.. పోక్సో కేసు నమోదు




**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో 9 ఏళ్ల బాలుడిపై లైంగిక దాడికి పాల్పడినట్లు కుటుంబానికి పరిచయస్తుడైన వ్యక్తిపై ఆరోపణలు వచ్చాయి. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 19 రాత్రి బాలుడిపై నిందితుడు లైంగిక దాడికి పాల్పడి, జరిగిన విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం బాలుడు జరిగిన విషయాన్ని తన తండ్రికి తెలియజేయడంతో ఆయన జగద్గిరిగుట్ట పోలీసులను ఆశ్రయించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# పాడైన కూరగాయలతో రైతు బజార్‌లో ప్రమాదం.. మహిళకు గాయాలు

- పారిశుద్ధ్య నిర్వహణపై స్థానికుల ఆగ్రహం..
- తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్



**కూకట్ పల్లి, ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**
కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో జేఎన్‌టీయూ సమీపంలోని రైతు బజార్‌లో పారిశుద్ధ్య లోపం కారణంగా ప్రమాదం చోటుచేసుకుంది. కూరగాయలు కొనుగోలు చేసేందుకు రైతు బజార్‌కు వచ్చిన ఓ మహిళ నేలపై పేరుకుపోయిన పాడైన కూరగాయలపై కాలు పెట్టడంతో అదుపుతప్పి జారిపడి కిందపడిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో మహిళ వెన్నుపూసకు బలమైన గాయమైనట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన రైతు బజార్‌లోని వ్యాపారులు, అక్కడికి వచ్చిన ప్రజలు వెంటనే స్పందించి గాయపడిన మహిళను సమీపంలోని రాందేవ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. రైతు బజార్‌లో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వస్తుంటారు. అలాంటి ప్రదేశంలో పాడైన కూరగాయలు, కూరగాయల వ్యర్థాలు నేలపై పేరుకుపోయేలా చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ సకాలంలో శుభ్రం చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. రైతు బజార్‌లో నేలపై కూరగాయల వ్యర్థాలు, జారే పదార్థాలు పేరుకుపోకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో నేల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత సీఎంసీ అధికారులు వెంటనే రైతు బజార్‌ను పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులపై సమీక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పాడైన కూరగాయలు, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి రైతు బజార్‌లో పరిశుభ్రత, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

# ఎర్రజెండాకు మరణం లేదు



**ఆత్మకూరు/ అమరచింత, సెప్టెంబరు 20 :** బాధలు లేని సమాజ నిర్మా ణమే ఎర్రజెండా లక్ష్యమని, కమ్యూనిజానికి మరణమే లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వనపర్తి జిల్లా కార్యదర్శి విజయ రాములు సతీమణి సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అ లుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న విజ యరాములు జీవిత సహచరి జ్యోతి మరణం అత్యంత బాధాకరమన్నారు. ఆమెలేని లోటు తీర్చలేనిదని కమ్యూనిస్టు త్యాగాలకు చిరస్మర ణీయురాలని పేర్కొన్నారు. కమ్యూనిజం అజయమైనది: ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకమ్యూనిస్టుగా జీవించాలంటే ధైర్యం కావా లని కమ్యూనిస్టు శ్రేణులు విప్లవ సైనికులు గా దోపిడీ వర్గాలపై కవాతు నిర్వహించాల న్నారు. సభా ప్రాంగణంలో ఆయన ఆటపాట లతో సభా ప్రాంగణాన్ని ఉత్తేజింపజేశారు. క మ్యూనిస్టుల మరణానికి వెనుకాడరని, బడు గు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పో రాటాలు చేస్తూనే ఉంటారని, వారి మర ణాలు చరిత్రలో లిఖించబడుతాయని గుర్తు చేశారు.

# బాలానగర్ గణనాథుడి సేవలో హీరో మంచు మనోజ్

- వినాయకనగర్‌లో అభిమానుల సందడి..
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నటుడు





**బాలానగర్ సెప్టెంబర్ 21 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సినీ నటుడు మంచు మనోజ్ బాలానగర్ పరిధిలోని వినాయకనగర్‌లో కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. మంచు మనోజ్ వినాయకనగర్‌కు చేరుకున్న విషయం తెలుసుకున్న అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో అక్కడికి తరలిరావడంతో ప్రాంతమంతా సందడిగా మారింది. తమ అభిమాన నటుడిని చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపడంతో పండుగ వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. పూజా కార్యక్రమాల అనంతరం మనోజ్ ఉత్సవ నిర్వాహకులు, స్థానిక భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా భక్తులు, అభిమానులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మంచు మనోజ్‌కు ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు ప్రజలందరూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ అభిమాన సంఘం అధినేత జి. నవీన్‌కుమార్ కుటుంబ సభ్యులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కె. రాజుగౌడ్, ఆర్. సతీష్, ఆశిష్, ఆకుల నరేందర్, వేణుగోపాల్, రాము ముదిరాజ్, రిషి యాదవ్, ప్రభారెడ్డి, వినాయకనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్, సతీష్, గిరి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో స్థానికులు, భక్తులు, అభిమానులు హాజరై గణనాథుడిని దర్శించుకున్నారు.

# శ్రీరాముని బాటలో లక్ష్మణుడిలా

- అన్న ఆశీస్సులే మార్గదర్శకం,
- అన్న మాటే శిరోధార్యం! కాకులమర్రి లక్ష్మణ్ బాబు దిశానిర్దేశంలో సోదరుడు ప్రదీప్ రావు ఘన సేవా కార్యక్రమాలు
- ఏటూరునాగారంలో వైభవంగా గణేష్ అన్నదాన కార్యక్రమం









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 ( పీపుల్స్ న్యూస్)**
రామలక్ష్మణుల బంధంలాంటి ప్రేమానురాగాలు, సోదరభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారి సోదరుడు కాకులమర్రి ప్రదీప్ రావు అన్నగారి ఆశీస్సులే శ్రీరామరక్షగా, ఆయన వేసిన బాటే లక్ష్మణరేఖగా భావిస్తూ ప్రదీప్ రావు ప్రజాసేవలో నిరంతరం ముందుకెళ్తున్నారు. అన్న లక్ష్మణ్ బాబు ఆదేశాలను శిరసావహించి, ప్రజల సేవకే తమ జీవితం అంకితమనే భావనతో ప్రదీప్ రావు ఏటూరునాగారంలో నిర్వహించిన మహదన్నదాన కార్యక్రమంలో విశేషంగా పాల్గొన్నారుఏటూరునాగారంలోని బొ్డ్రాయి, 5వ వార్డు, రామాలయం వీధి మాజీ ఎంపీపీ అంతటి విజయ నాగరాజు గొల్లవాడ వీరబ్రహ్మం స్వామి గుడి సన్నిధిలో ఓడ గూడెంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన గణేష్ అన్నదాన కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు
ఈ సందర్భంగా భక్తులకు, స్థానిక ప్రజలకు స్వయంగా అన్నదాన ప్రసాదాలను వడ్డించారుఈ కార్యక్రమంలో వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు కాకులమర్రి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి

- సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి: డా. సత్యం శ్రీరంగం










**కూకట్ పల్లి: ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**
వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కైతలాపూర్, గాయత్రినగర్, బేగంపేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. మండపాల వద్ద గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయా కాలనీల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటుతాయని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. గణేష్ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని తెలిపారు. పూజలు, అన్నదాన కార్యక్రమాలతో మండపాలు భక్తులతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా మరింత విజయవంతంగా ముందుకు సాగాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, టోచర్, నర్సింగరావు, జైపాల్, విట్టల్ రెడ్డి, మొయినుద్దీన్, కనకయ్య ముదిరాజ్, చంద్రకళ, శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, సుధీర్‌తో పాటు వినాయక మండపాల , స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలు మరో పోరాటానికి సిద్ధం కావాలి దేశానికి ఎక్స్ రే అవసరం

**బాలానగర్ సెప్టెంబర్ 21 ( పీపుల్స్ న్యూస్)**

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు వ్యాఖ్య**

బీసీలు మరో పోరాటానికి సిద్ధశీ కాక తప్పదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు

ఆదివారం నాడు మేడ్చల్ జిల్లా కూకట్పల్లిలో బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అంబటి బాపురాజు జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి కృష్ణ లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ...




కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నాయని, కుల గణన అంటే కేవలం ఎవరు ఏ కులానికి చెందినవారు వారి మొత్తం జనాభా ఎంత అనే సంఖ్య చూడడం సరి కాదని సమగ్ర సామాజిక,ఆర్థిక ప్రాతిపదిక దృష్టితో చేపట్టే కులగణనే భారత సమాజానికి ఒక ఎక్సరేలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు

దేశ సంపదలో 40% సంపద కేవలం ఒక్క శాతం మంది దగ్గర ఉన్నదని దిగువ 50 శాతం ప్రజల చేతుల్లో సంపద కేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉన్నదని ఈ అసమానతకు సామాజిక రూపం ఏమిటో సమగ్ర సమాచారం లేదని సంపదలో ఎస్సీలు ఎస్టీలు ఓబీసీలు ఇతర సామాజిక వర్గాల వాటా ఎంత అని అవకాశాల్లో వారి శాతం ఎంత అని అధికారం వ్యవస్థలో ఎవరు ముందున్నారు ఎవరు వెనకపడ్డారు అనే ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగేదే నిజమైన కుల గణన అని బీసీలను కులాల వారిగా సరిగ్గా లెక్కించడంతో పాటు వారి సామాజిక ఆర్థిక స్థితి దేశ ముందుకు స్పష్టంగా రావాలని అప్పుడే ఈ గణాంకాల ఆధారంగా విద్య ఉద్యోగాలు ప్రాతినిధ్యం అవకాశాల్లో తమ సముచితవాటా న్యాయం గురించి ఓబీసీలు నినదించ గలుగుతారని పోరాడి న్యాయం పొంద కలుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు

# విద్యానగర్‌లో ఘనంగా అన్నప్రసాద వితరణ

**- తొమ్మిదేళ్లుగా సేవా కార్యక్రమం కొనసాగిస్తున్న విఘ్నేశ్వర యూత్**

**- కమిటీ సభ్యులకు ఘన సన్మానం**



**వరంగల్, సెప్టెంబర్ 20**

వరంగల్ విద్యానగర్ కాలనీలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వరుసగా తొమ్మిదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవా స్ఫూర్తిని చాటుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విఘ్నేశ్వర యూత్ సభ్యులు, కమిటీ బాధ్యులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కమిటీ ముఖ్య బాధ్యులు గుడికందుల క్రాంతి, మనోహర్, చారి, ప్రతాప్, గుడికందుల ప్రగత్, ప్రభంజన్, శ్రీధర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య మాదిగ...

**శేరిలింగంపల్లి,ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్ఆర్పీఎస్)ఎమ్ఎస్పీ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శేరిలింగం పల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రావుగళ్ళ బాబు మాదిగ ప్రకటించారు ,నూతన కార్యవర్గం ఎమ్ఆర్పీఎస్ ఎమ్ఎస్పీ రాజ్యాధికార సూచన మేరకు, అధికార ప్రతినిధిగా సాంసంగ్ మాదిగ, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా సుదర్శన్ మాదిగ,ఎమ్ఎస్పీ అధికార ప్రతినిధిగా సింగారం దాసరి రాజు మాదిగ నియామకాలు జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మందా కృష్ణ మాదిగ ఆశీస్సులతో, రాజ్యాధికార సూచన మేరకు ఎమ్ఆర్పీఎస్ /ఎమ్ఎస్పీ శేరిలింగంపల్లి మండల కార్యక్రమాలను బలోపేతం చేస్తామని, మాదిగ రిజర్వేషన్ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐత రమేష్ మాదిగ, సింగ దాసరి,నరేష్ మాదిగ, రాజేష్ మాదిగ, పాల్గొన్నారు.



# గణేష్ మిత్రమండలి అన్నదానంలో బానోత్ రవిచందర్

**- వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్**

**- భక్తిశ్రద్ధలు, సోదరభావంతో ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపు**



**ములుగు, సెప్టెంబర్ 20 :**

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొన్నారు. పెట్రోల్ పంప్ ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గణేష్ మిత్రమండలి సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి

**- ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ. శ్రీనివాస్**

**-ఎన్టీపీసీలో ఘనంగా పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జనరల్ బాడీ సమావేశం**

**- నూతన కార్యవర్గం ఎన్నిక.. ఐఎఫ్‌టీయూలో చేరిన నాయకులు**




**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 20 (పీపుల్స్ న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం రామగుండం ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు చిలుక శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీ. శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మికుల ప్రాథమిక హక్కులకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని మండిపడ్డారు. సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె హక్కును పరిమితం చేయడంతో పాటు పని గంటల పెంపునకు అవకాశం కల్పించడం దారుణమన్నారు. దేశ విద్యుత్ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మహారత్న సంస్థ ఎన్టీపీసీలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న వేలాది మంది కాంట్రాక్టు కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తుండటంతో వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా పరిధిలోని ఎన్టీపీసీ, ఎల్లంపల్లి ప్రాజెక్టు, బసంత్‌నగర్, ఆర్ఎఫ్‌సీఎల్ తదితర పరిశ్రమల్లో కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎఫ్‌టీయూ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్మిక నాయకులు కామ్రేడ్ యు. రాములు, పెండ్యాల నారాయణ, ఎన్. ఈశ్వర్ ల పోరాట స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.నూతన కార్యవర్గం ఎన్నికఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

-గౌరవ అధ్యక్షుడు: జి. సత్యనారాయణరెడ్డి

- అధ్యక్షుడు: ఈ. నరేష్

-ఉపాధ్యక్షుడు: పుట్టపాక స్వామి

- ప్రధాన కార్యదర్శి: చిలుక శంకర్

-సహాయ కార్యదర్శి: బీ. బుచ్చయ్య

-కోశాధికారి: కె. పద్మ

-కార్యవర్గ సభ్యులు: డి. రాజేశం, పెరిక వెంకటస్వామి, దుర్గం రవీందర్, ఆర్. రాయమల్లు, రాయ మల్లమ్మ, శ్రీజ, లక్ష్మణ్, మత్స రాజేశం, యాదగిరి, కనకయ్య, జెకే. స్వామి.

ఐఎఫ్‌టీయూలో చేరికలు ఈ సమావేశంలో టీయూసీఐకి చెందిన జి. సత్యనారాయణరెడ్డి, తోకల రమేష్ ఐఎఫ్‌టీయూలో చేరగా.. జాతీయ ప్రధాన కార్యదర్శి టీ. శ్రీనివాస్ వారికి కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. రాజన్న, జీఎల్‌బీకేఎస్ రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, పీసీకేఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.






# దోబీ గల్లిలో గణనాథుడిని దర్శించుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్

**భజరంగ్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**ఎస్పీ, డీఎస్పీ జీవన్‌రెడ్డికి ఘన సన్మానం**



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 20 :**

ఆదిలాబాద్ పట్టణంలోని దోబీ గల్లిలో భజరంగ్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దర్శించుకున్నారు. డీఎస్పీ జీవన్‌రెడ్డితో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.ప్రతి ఏడాది వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దోబీ గల్లిలో భారీ గణపతి విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. జిల్లాలో పనిచేసే ఐపీఎస్ అధికారులను ఉత్సవాలకు ఆహ్వానించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈసారి ఎస్పీ అఖిల్ మహాజన్‌ను భజరంగ్ గణేష్ మండల్ సభ్యులు ఆహ్వానించారు.ఆహ్వానం మేరకు మండపానికి చేరుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎస్పీ జీవన్‌రెడ్డికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం వారిద్దరినీ శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో భజరంగ్ గణేష్ మండల్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ అకాడమీలో బీహార్ పోలీసులకు చెందిన 54 మంది డీఎస్పీలకు విజయవంతమైన శిక్షణా కార్యక్రమం

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్
- జ్ఞాన మార్పిడి ద్వారా శాంతిభద్రతల అమలును బలోపేతం చేయడం!



బీహార్ పోలీసులకు చెందిన 54 మంది డీఎస్పీల కోసం నిర్వహించిన 6 రోజుల విజయవంతమైన ఇన్-సర్వీస్ శిక్షణా కార్యక్రమం ఈరోజు ఆర్.బి.వి.ఆర్.ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ముగిసింది. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం, అత్యాధునిక పోలీసింగ్ పద్ధతులు మరియు సాంకేతిక పురోగతులపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా టీజీపీఏ డైరెక్టర్ మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల పోలీసు అధికారుల మధ్య అనుభవాల మార్పిడి, పోలీసింగ్‌లో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆధునిక పోలీసింగ్‌లో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించడంతో పాటు, ప్రజలతో మంచి సంబంధాలు, మానవతా దృక్పథం మరియు వృత్తిపరమైన నైతిక విలువలు చాలా కీలకమని ఆమె అన్నారు. ఈ అధ్యయన పర్యటనలోని ముఖ్యాంశాలలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధునాతన సైబర్ క్రైమ్ దర్యాప్తు మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్, ఈగిల్‌ఇం టెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాలు మరియు మాదకద్రవ్యాల నియం త్రణ వ్యూహాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు: టెక్నాలజీ ఆధారిత ప్రజా పర్యవేక్షణ మరియు ప్రత్యేక కార్యాచరణ వ్యూహాలు వంటి వివిధ విభాగాలను సందర్శించడం జరిగింది. భరోసా కేంద్రాలు & షీ టీమ్‌లు: మహిళలు మరియు పిల్లల భద్రతలో ఉత్తమ పద్ధతులు. ఇలాంటి రాష్ట్రాల మధ్య సహకారాలు భారతదేశం అంతటా మరింత స్మార్ట్, టెక్నాలజీ ఆధారిత మరియు పౌర-స్నేహపూర్వక పోలీసింగ్‌కు మార్గం సుగమం చేస్తాయి!

## కారు రూపంలో కబళించిన మృత్యువు ఊపిరాడక నాలుగేళ్ల చిన్నారి దుర్మరణం



**జూలూరుపాడు :** సెలవు దినం.. ఆ ఇంట అంతా సందడిగా ఉంది. ఆడుకుంటూ అటూఇటూ తిరుగుతున్న ఆ నాలుగేళ్ల చిన్నారికి కారు రూపంలో మృత్యువు పొంచి ఉందన్న విషయం ఎవరూ ఊహించలేకపోయారు. ప్రమాదవశాత్తు కారులో ఇరుక్కుపోయి, ఊపిరాడక ఆ పసిప్రాణం అనంతలోకాలకు చేరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోబానగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్న ఈ హృదయ విదారక ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ? వినోబానగర్ గ్రామ సర్పంచ్ గంగావత్ నవీన్ , ఐశ్వర్య దంపతుల పెద్ద కుమార్తె తన్వితశ్రీ (4) ఆదివారం ఆడుకుంటూ ఇంటి వద్ద నిలిచిన కారు లో ఎక్కింది. ప్రమాదవశాత్తు కారు డోర్ లాక్ కావడంతో ఊపిరాడక చనిపోయింది. ఆ సమయంలో తండ్రి నవీన్ వైరా ఎమ్మెల్యేను కలిసేందుకు సర్పంచులతో కలిసి ఉదయం కొత్తగూడెం వెళ్లారు. తల్లి ఐశ్వర్య ఇంటి పనుల్లో నిమగ్నమయ్యారు. చిన్నారి కనిపించక పోవడంతో తల్లి ఐశ్వర్య ఆందోళనకు గురయై కుటుంబ సభ్యులతో కలిసి ఇల్లు, పరిసర ప్రాంతాలతో పాటు గ్రామంలో వెతికారు. ఎక్కడా ఆచూకీ దొరక్కపోవడంతో కారులో తన్వితశ్రీ అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారిని తొలుత జూలూరుపాడులోని ఓ గ్రామీణ వైద్యుడి వద్దకు అక్కడి నుంచి కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. పాపను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడంతో ఆ తల్లిదండ్రులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నాయకులు లేళ్ల వెంకట రెడ్డితో పాటు పలువురు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నవీన్ దంపతులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రొమ్ము క్యాన్సర్ చికిత్సకు కొత్త ఔషధం 3వ దఫా ట్రయల్‌లో విఫలం



అధునాతన రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కొత్త ఆశలు రేకెత్తించిన క్యాన్సర్ ఔషధానికి కీలకమైన క్లినికల్ ట్రయల్‌లో ఆశించిన ఫలితాలు దక్కలేదు. ఆస్ట్రాజెనెకా అభివృద్ధి చేసిన క్యామిజెస్ట్రాంట్‌ను అధునాతన హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ రొమ్ము క్యాన్సర్ చికిత్సలో పరిశీలించారు. సెరెనా-4 పేరుతో నిర్వహించిన మూడో దశ క్లినికల్ ట్రయల్‌లో 1,371 మంది ఇంతకు ముందు చికిత్స పొందని రోగులు పాల్గొన్నారు. క్యామిజెస్ట్రాంట్‌ను ఇబ్రాన్స్ అనే ఔషధంతో కలిపి ఇచ్చిన చికిత్సను, ఇబ్రాన్స్‌తో పాటు సాధారణ హార్మోన్ తగ్గించే చికిత్సతో పోల్చారు. క్యాన్సర్ ముదిరే వరకు రోగులు వ్యాధి నియంత్రణలో ఉన్న కాలాన్ని ప్రధానంగా పరిశీలించారు. అదనపు ప్రయోజనం లేదు.. క్యామిజెస్ట్రాంట్ కలయికతో చికిత్స పొందిన రోగుల్లో క్యాన్సర్ ముదిరే వరకు ఉన్న కాలంలో సంఖ్యాపరంగా కొంత మెరుగుదల కనిపించింది. అయితే ఈ తేడా గణాంకపరంగా ముఖ్యమైన స్థాయికి చేరుకోలేదు. అంటే ఈ చికిత్స వల్ల ప్రామాణిక చికిత్సతో పోలిస్తే స్పష్టమైన అదనపు ప్రయోజనం ఉందని ఈ అధ్యయనం నిర్ధారించలేకపోయింది. ట్రయల్‌కు సంబంధించిన పూర్తి వివరాలను భవిష్యత్తులో జరిగే వైద్య సమావే శంలో వెల్లడించనున్నట్లు ఔషధ సంస్థ తెలిపింది. ఇంతకు ముందు చికిత్స పొందని రోగులు పాల్గొన్నారు. క్యామిజెస్ట్రాంట్‌ను ఇబ్రాన్స్ అనే ఔషధంతో కలిపి ఇచ్చిన చికిత్సను, ఇబ్రాన్స్‌తో పాటు సాధారణ హార్మోన్ తగ్గించే చికిత్సతో పోల్చారు. క్యాన్సర్ ముదిరే వరకు రోగులు వ్యాధి నియంత్రణలో ఉన్న కాలాన్ని ప్రధానంగా పరిశీలించారు. అదనపు ప్రయోజనం లేదు. క్యామిజెస్ట్రాంట్‌ను ఇబ్రాన్స్ అనే ఔషధంతో కలిపి ఇచ్చిన చికిత్సను, ఇబ్రాన్స్‌తో పాటు సాధారణ హార్మోన్ తగ్గించే చికిత్సతో పోల్చారు. క్యాన్సర్ ముదిరే వరకు రోగులు వ్యాధి నియంత్రణలో ఉన్న కాలాన్ని ప్రధానంగా పరిశీలించారు. అదనపు ప్రయోజనం లేదు.. క్యామిజెస్ట్రాంట్ కలయికతో చికిత్స పొందిన రోగుల్లో క్యాన్సర్ ముదిరే వరకు ఉన్న కాలంలో సంఖ్యాపరంగా కొంత మెరుగుదల కనిపించింది.. ఈ ఫలితం నిర్దిష్ట చికిత్సా పరిస్థితిలో క్యామిజెస్ట్రాంట్ ప్రభావంపై మరింత పరిశోధన అవసరాన్ని సూచిస్తోంది. పరిశీలిస్తున్న నిపుణులు..క్యామిజె స్ట్రాంట్ అనేది ఈస్ట్రోజెన్ రిసెప్టర్ కార్యకలాపా లను లక్ష్యంగా చేసుకునే ఔషధం. ఇది సెలెక్టివ్ ఈస్ట్రోజెన్ రిసెప్టర్ డీగ్రేడర్ అనే ఔషధాల తరగతికి చెందుతుంది. హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్ రొమ్ము క్యాన్సర్‌లో ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్లు క్యాన్సర్ కణాల పెరుగుదలకు సహకరిస్తాయి. ఈస్ట్రోజెన్ రిసెప్టర్‌ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా క్యాన్సర్ పెరుగుదలను నెమ్మదించడం లేదా అడ్డుకోవడం ఈ ఔషధం ఉద్దేశం. ముఖ్యంగా ఈఎస్ఆర్1 జన్యు మార్పులు ఏర్పడిన కొన్ని రొమ్ము క్యాన్సర్లలో హార్మోన్ ఆధారిత చికిత్సలకు నిరోధకత పెరుగుతుందని భావిస్తున్న నేపథ్యంలో ఈ ఔషధాన్ని పరిశీలిస్తున్నారు.. అంటే ఈ చికిత్స వల్ల ప్రామాణిక చికిత్సతో పోలిస్తే స్పష్టమైన అదనపు ప్రయోజనం ఉందని ఈ అధ్యయనం నిర్ధారించలేకపోయింది. అయితే ఈ ట్రయల్‌లో ఆశించిన ఫలితం రాకపోయినప్పటికీ క్యామిజెస్ట్రాంట్‌పై పరిశోధనలు పూర్తిగా నిలిచిపోలేదు. ఇతర రకాల రొమ్ము క్యాన్సర్ చికిత్సా పరిస్థితుల్లో, ముఖ్యంగా వ్యాధి ప్రారంభ దశల్లోనూ ఈ ఔషధాన్ని పరిశీలిస్తున్నారు. ఇటీవల ఇదే తరహాలో మరో ఔషధ కలయిక కూడా అధునాతన దశలో క్యాన్సర్ ముదిరే సమయాన్ని గణనీయంగా ఆలస్యం చేయడంలో విఫలమైంది. హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ రొమ్ము క్యాన్సర్‌కు లక్షిత చికిత్సల్లో పురోగతి సాధిస్తున్నప్పటికీ, ప్రతి చికిత్సా విధానం అన్ని రోగులలో ఒకే విధమైన ప్రయోజనాన్ని అందించదని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

## ఈ నెల 21న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ: సెప్టెంబర్ 20, 2026:** జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను సెప్టెంబర్ 21 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ అర్జీల స్థితిగతులను సులభంగా తెలుసుకునేలా ప్రభుత్వం ఎస్ఎంఎస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆధార పత్రాలతో అర్జీలు సమర్పించడం ద్వారా వాటిని త్వరితగతిన పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జిల్లా సమాచార శాఖ, విజయవాడ నుండి జారీ చేయడమైనది.

## ఉత్తరప్రదేశ్‌లో 151 అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమయ్యాయి: అఖిలేష్ యాదవ్



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ పాలనలో 151 అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమయ్యాయని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. అయితే కేవలం 14 కేసుల్లో మాత్రమే అరెస్టులు జరిగాయని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ ప్రయత్నంలో భాగంగానే ఉద్దేశపూర్వకంగా ఈ విధ్వంసకాండ జరిగిందని ఆయన విమర్శించారు. ఆదివారం లక్నోలోని పార్టీ కార్యాలయంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని 72 జిల్లాల్లో బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహాలు 151 వరకు ధ్వంసమైనట్లు తెలిపారు. తమ పార్టీ గుర్తించిన సంఘటనలు, పోలీస్ కేసులు, ప్రభుత్వ సమాచారం ఆధారంగా ఈ లెక్క తేల్చినట్లు చెప్పారు. 'బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహాలే అత్యధికంగా ధ్వంసమయ్యాయి. బీజేపీ ప్రభుత్వ హయాంలో 72 జిల్లాల్లో 151కు పైగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేయడం లేదా పాడుచేయడం జరిగాయి' అని ఆయన అన్నారు. కాగా, బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహాల ధ్వంసానికి సంబంధించిన విధ్వంసకాండ ఉద్దేశపూర్వకంగా జరిగిందని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ ప్రయత్నంతో దీనిని ముడిపెట్టారు. 'రాజ్యాంగాన్ని మార్చాలని వారు (బీజేపీ) భావించినప్పటికీ అందులో విఫలమయ్యారు. అందుకే ఈ చర్య ఉద్దేశపూర్వకంగా జరిగింది. బీజేపీ, ఆ భావజాలం కలిగిన వారు దాడి చేసినప్పుడు, వారు మొదటగా లక్ష్యంగా చేసుకునేది చేతిలో ఉండే రాజ్యాంగ ప్రతిని' అని విమర్శించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహాల ధ్వంసానికి సంబంధించిన కేసుల వివరాలను సమాజ్‌వాదీ పార్టీ స్వయంగా సేకరించిందని అఖిలేష్ యాదవ్ తెలిపారు. 'మొత్తంగా మేం 151 కేసులను నమోదు చేయగలిగాం. సగటున లెక్కించి చూస్తే, బీజేపీ ప్రభుత్వ హయాంలో ఏటా 15కు పైగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమయ్యాయి. నమోదు కాని లేదా లెక్కలోకి రాని కేసులు కూడా ఉండవచ్చు' అని అన్నారు. అయితే ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ కేవలం 14 కేసుల్లోనే అరెస్టులు జరిగాయని అఖిలేష్ యాదవ్ తెలిపారు. 45 కేసుల్లో గుర్తుతెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, ఎనిమిది కేసుల్లో నిర్దిష్ట వ్యక్తుల పేర్లతో ఎఫ్ఐఆర్‌లు దాఖలైనట్లు చెప్పారు. 84 కేసుల్లో ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్‌ను గానీ, ఆయన విగ్రహాలను గానీ, లేదా ఆయన అనుచరులను గానీ గౌరవించలేదని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. ఆ తర్వాత జిల్లాల వారీగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసమైన గణాంకాలను ఆ పార్టీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

## కారు ఢీకొని మూడేళ్ల బాలుడు మృతి



**హైదరాబాద్ :** సంతోష్‌నగర్ ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల బాలుడు ఇజ్హాన్ ఉద్దీన్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. నిన్న రాత్రి 11 గంటల ప్రాంతంలో మొహియుద్దీన్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వీకార్ హోటల్ నుంచి పార్సిల్ తీసుకునేందుకు వెళ్లారు. అదే సమయంలో వేగంగా వచ్చిన ఓ కారు ఆయన కుమారుడు ఇజ్హాన్ ఉద్దీన్‌ను ఢీకొట్టింది. ప్రమాదం అనంతరం డ్రైవర్ కారుతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు. ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల బాలుడు ఇజ్హాన్ ఉద్దీన్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.ప్రాంతంలో మొహియుద్దీన్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వీకార్ హోటల్ నుంచి పార్సిల్ తీసుకునేందుకు వెళ్లారు. అదే సమయంలో వేగంగా వచ్చిన ఓ కారు ఆయన కుమారుడు ఇజ్హాన్ ఉద్దీన్‌ను ఢీకొట్టింది. . బాలుడిని వెంటనే షాలిని దవాఖానకు తరలించారు. ప్రమాదం అనంతరం డ్రైవర్ కారుతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు. ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల బాలుడు ఇజ్హాన్ ఉద్దీన్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.ప్రాంతంలో మొహియుద్దీన్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వీకార్ ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల బాలుడు ఇజ్హాన్ ఉద్దీన్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.( అనంతరం ఓవైసీ హాస్పిటల్‌కి తరలించగా, వైద్యులు పరీక్షించిన తర్వాత బాలుడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు ప్రమాదానికి కారణమైన కారు నంబర్‌ను గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## టోక్యో ఓజిమాలో ఘనంగా వినాయక చవితి వేడుకలు..



**టోక్యో, సెప్టెంబర్ 18 :** జపాన్‌లోని తెలుగు సమాజానికి అండగా నిలుస్తున్న ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టోక్యోలోని ఓజిమా ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో, భారతీయ సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించేలా వైభవంగా జరిపిన ఈ వేడుకల్లో తెలుగు కుటుంబాలతో పాటు స్థానిక జపాన్ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 18, గురువారం ఈ సంబరాల్లో పాల్గొన్న జపనీయులు భారతీయ ఆధ్యాత్మికత, సంస్కృతి, సంప్రదాయాలను ఆసక్తిగా వీక్షించారు. డిక్షనరీలు శోధించండి వినాయక చవితి వేడుకలో భారతీయులు, జపాన్ స్థానికులు పాల్గొనడం. సంస్కృతి సంప్రదాయాల. రెండు దేశాల సంస్కృతుల మధ్య స్నేహం, సాంస్కృతిక పరస్పర అవగాహ నకు ప్రతీకగా నిలిచింది. వినాయక చవితిని పురస్కరించుకుని వినాయకుడికి ప్రత్యేక పూజలు, భక్తి , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఎక్కడ ఉన్నా మన సం స్కృతి మనతో నే" అనే భావనతో.. జపాన్‌లోని తెలుగు కుటుంబాలు తమ పిల్లలకు భారతీయ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను పరిచ యం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే స్థానిక జపాన్ సమాజంతో సాంస్కృతిక అనుబంధా లను పెంపొందించేలా తాజ్ నేతృత్వంలో వినా యక చవితి వేడుక కన్నులపండువగా జరిగిం ది. టోక్యోలో తెలుగు వైభవంగా జరిపిన సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు.. ఆసక్తిగా వీక్షించారు. స్థానికుల భాగస్వామ్యం, భక్తి, సమాజ ఐక్యత కలగలిసి వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కుటుంబాలు, చిన్నారులు, తాజ్ సభ్యులు, జపాన్ స్థానికులు పరస్పరం వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. జపాన్‌లో భారతీయ, తెలుగు సంస్కృతిని కొనసాగిస్తూ, జపాన్ సమాజంతో స్నేహపూర్వక సాంస్కృతిక వారధిని నిర్మించడంలో తాజ్ కీలక పాత్ర పోషిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## తీర్థయాత్రలో తప్పిపోయిన వృద్ధుడు కుటుంబంతో కలిపిన చాట్‌జీపీటీ



**చండీగఢ్:** ఒక వృద్ధుడు తీర్థయాత్రకు వెళ్లి తప్పిపోయాడు. మతిమరుపు ఉన్న ఆయన రైలులో మరో రాష్ట్రానికి చేరుకున్నాడు. ఆ వృద్ధుడి దీనస్థితిని గమనించిన ఒక వ్యక్తి సహాయానికి ముందుకు వచ్చాడు.

చాట్‌జీపీటీ ద్వారా ఆయన గ్రామం ఎక్కడ ఉన్నదో తెలుసుకున్నాడు. ఆ వృద్ధుడ్ని స్వయంగా తీసుకెళ్లి కుటుంబానికి అప్పగించాడు పంజాబ్‌లోని లూధియానా జిల్లా ఫతేగఢ్ గుజ్రాన్ గ్రామానికి చెందిన చమన్ లాల్, ప్రభుత్వం అమలు చేస్తున్న 'ముఖ్యమంత్రి తీర్థయాత్ర పథకం' కింద హర్మందిర్ సాహిబ్‌ను సందర్శించేందుకు సెప్టెంబర్ 11న అమృత్‌సర్ చేరుకున్నాడు. కాగా, మతిమరుపు ఉన్న ఆ వృద్ధుడు తన బృందం నుంచి విడిపోయాడు. అమృత్‌సర్ రైల్వే స్టేషన్ చేరుకున్న ఆయన బీహార్ వెళ్లే రైలు ఎక్కాడు. 1200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి గయకు చేరుకున్నాడు. అయితే అక్కడి రైల్వే స్టేషన్‌లో దీనస్థితిలో ఉన్న చమన్ లాల్‌ను స్థానికుడైన నీరజ్ అనే వ్యక్తి గమనించాడు. ఆ వృద్ధుడు ఆందోళనతో, ఆకలితో ఉన్నట్లు కనిపించడంతో తన ఇంటికి తీసుకెళ్లాడు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న నీరజ్, ఆ వృద్ధుడికి ఆహారం ఇచ్చి నాలుగు రోజుల పాటు ఆశ్రయం కల్పించాడు. మరోవైపు చమన్ లాల్ నుంచి వివరాలు తెలుసుకునేందుకు నీరజ్ ప్రయత్నించాడు. అయితే మతిమరుపు ఉన్న ఆ వృద్ధుడు తన గ్రామం పేరు 'ఫతేగఢ్ గుజ్రాన్' అని పంజాబీలో చెప్పాడు. నీరజ్‌కు పంజాబ్ తెలియకపోవడంతో ఆ గ్రామం ఎక్కడ ఉన్నదో అన్నది ఇంటర్‌నెట్‌లో సెర్చ్ చేశాడు. చివరకు చాట్‌జీపీటీలో వెతకడంతో లూధియానా జిల్లాలోని మచ్చివారా సాహిబ్ సమీపంలో ఆ గ్రామం ఉన్నట్లు తెలుసుకున్నాడు అయితే వృద్ధుడు, మతిమరుపు ఉన్న చమన్ లాల్‌ను ఒంటరిగా పంపడానికి నీరజ్ మనసు అంగీకరించలేదు. దీంతో ఆయనను తీసుకుని గయా నుంచి లూధియానాకు స్వయంగా రైలులో ప్రయాణమయ్యాడు. అక్కడి నుంచి మచ్చివారాకు వారు చేరుకున్నాడు. చమన్ లాల్‌ను ఎవరైనా గుర్తుపడతారేమోనన్న ఆశతో కనిపించినవారికి ఆయన ఫొటో చూపించాడు. చివరకు ఆ ప్రాంతానికి చెందిన మాస్టర్ కృష్ణన్ లాల్ అనే వ్యక్తి ఆ వృద్ధుడిని గుర్తించి ఆయన కుటుంబానికి సమాచారం ఇచ్చాడు. కాగా, చమన్ లాల్ మనవడు సుఖ్‌చైన్ సింగ్ హుటాహుటిన మచ్చివారాకు చేరుకున్నాడు. ఆ వృద్ధుడు తన తాత అని నీరజ్‌కు చెప్పాడు. ఆయన కోసం తమ కుటుంబ సభ్యులు వెతుకుతున్నారని, పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపాడు. నీరజ్‌ను కూడా తమ ఇంటికి తీసుకెళ్లి పూలమాలలతో ఆహ్వానించారు. చమన్ లాల్‌ను క్షేమంగా తీసుకువచ్చినందుకు ఆయన కుటుంబ సభ్యులు ఎంతో సంతోషించారు. నీరజ్‌కు బట్టలు, డబ్బులు బహూకరించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.

## 60% బడుల్లో కట్టెల పొయ్యే!



**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** దేశవ్యాప్తంగా ఇప్పుడు ఇంటింటా వంటకు గ్యాస్ వినియోగిస్తున్న ఈ కాలంలో సర్కార్ బడుల్లో మాత్రం ఇంకా కట్టెల పొయ్యే దిక్కయింది. రాష్ట్రంలోని 60 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా కట్టెల పొయ్యి మీదే వంట చేస్తున్నారు. 40శాతం బడుల్లోనే గ్యాస్ స్టవ్ వాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26,147 పాఠశాలలుంటే కేవలం 9,939 స్కూళ్లలో మాత్రమే ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయి. నిర్మాణ సామగ్రి పోల్చండిఅంటే 38.45 శాతం పాఠశాలలకే ఈ సౌకర్యం అందుబాటులో ఉన్నదన్నమాట. మిగతా 16 వేలకు పైగా పాఠశాలల్లో వంటలు చేసేందుకు కట్టెల పొయ్యే దిక్కయింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఎల్పీజీ కనెక్షన్లు అందించాలని తరుచూ కేంద్రం మెట్టికాయలేస్తున్నది. నూరు శాతం గ్యాస్ కనెక్షన్లు కల్పించాలని విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ మేరకు ఈ ఏడాది జనవరి 6న అన్ని జిల్లాల కలెక్టర్లకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ లేఖలు రాశారు. ఆహార నమూనా పరీక్షలెకడ? ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు అందజేస్తున్న ఆహార నాణ్యతను తరుచూ పరీక్షించాల్సి ఉన్నది. రాష్ట్ర వ్యాప్తంగా 26,147 పాఠశాలలుంటే కేవలం 9,939 స్కూళ్లలో మాత్రమే ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఎల్పీజీ కనెక్షన్లు అందించాలని తరుచూ కేంద్రం మెట్టికాయలేస్తున్నది. కనీసంగా 5 శాతం ఆహార నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపాలి. 2026-27లో జూన్ వరకు 1,307 పాఠశాలకు కేవలం 91 పాఠశాలల్లోనే ఆహార నమూనాలను పరీక్షించారు. పాఠశాలలకు ఎల్పీజీ కనెక్షన్లు అందించాలని అంతేగాకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలి. ఆర్‌బీఎస్‌కే కింద 81.12 శాతం విద్యార్థులకు మాత్రమే ఆరోగ్య పరీక్షలు పూర్తయ్యాయి. వంట కార్మికుల్లో 71.58 శాతం మందికే ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలల్లో పోషకాహారాన్ని అందించేందుకు స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్లు నిర్మించే విషయంలో ఇప్పటివరకు 21,496 పాఠశాలల్లో వీటిని అభివృద్ధి చేశారు. 26,147 స్కూళ్లలో ఇది 82.212 శాతం మాత్రమే. మరో 18 శాతం స్కూళ్లలో ఈ గార్డెన్లను అందుబాటులోకి తేలేదు.

# అంతగిరి పోచమ్మ దేవాలయంలో 27న మహాశక్తి యాగ మహోత్సవం



- ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

ఇల్లంతకుంట మండలం అంతగిరి గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానంలో ఈనెల 27న మహారుద్ర, మహాఛండీ సహిత మహాశక్తి యాగ మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆదివారం ఎల్ఎండీ కాలనీ లోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు దేవస్థానం చైర్మన్ కోలపురి అంతగిరి, సర్పంచ్ నవీన్, ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి మారుతి రావు తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందశారు.
మహాశక్తి యాగ మహోత్స వానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వాని ంచారు. అలాగే మహోత్సవాలకు సంబంధిం చిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్య క్రమంలో ఇల్లంతకుంట మండల సర్పం చుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, ఇల్లంత కుం ట పాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమా ర్, ఎ. సత్తయ్య, రాజు, సత్తయ్య, శ్రీకాంత్, కిషన్, ముత్యం, ఒగ్గు రమేష్, యాస తిరుపతి, సింగిరెడ్డి లక్ష్మి,భారతి, భాగ్యలక్ష్మి, ఎలుక అనిల్ కుమార్, లక్ష్మారెడ్డి, నవీన్ రెడ్డి, ఎలుక రామస్వామి, సత్తయ్య, బంగారు ఆంజనేయు లు, రంగు రజని, ముస్కు ఉపేందర్ రెడ్డి, బండారి రమేశ్, గోపు మల్లారెడ్డి, రేమిడి శ్రీనివా స్ రెడ్డి, బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాలు కేరాఫ్ రసమయి

- మన్నెంపల్లి గ్రామ పంచాయతీ భవన కూల్చివేతపై ఆరోపణలు



తిమ్మాపురం మండలం మన్నెంపల్లి గ్రామ పంచాయతీలో శనివారం శిథిలావస్థకు చేరిన గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చివేయడంపై రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలయ్యాయి. ఈ అంశంపై తిమ్మాపురం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ , మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ప్రమేయంతోనే అధికారులు భవనాన్ని కూల్చివేశారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి విలేకరుల సమావేశంలో నిర్దిష్ట ఆధారాలను ఆయన బహిరంగంగా వెల్లడించలేదని సమాచారం. మరోవైపు, సంబంధిత అధికారులు మాత్రం భవనం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకే కూల్చివేత చేపట్టినట్లు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కూల్చివేతకు సంబంధించి అసలు ఆదేశాలు ఎవరు జారీ చేశారు? భవనం శిథిలావస్థపై అధికారులు ఏ మేరకు పరిశీలన చేశారు? కూల్చివేతకు ముందు ఏదైనా అధికారిక నివేదిక లేదా అనుమతి తీసుకున్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కూల్చివేత కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో, ఆరోపణలు చేసిన వారు ఆ అధికారిక ఆదేశాలను కూడా ప్రజల ముందుంచితే వాస్తవ పరిస్థితి మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది. అదే సమయంలో, అధికార యంత్రాంగం కూడా కూల్చివేతకు సంబంధించిన ఉత్తర్వులు, పరిశీలన నివేదికలు, ఇతర అధికారిక రికార్డు లను వెల్లడిస్తే వివాదానికి స్పష్టత వచ్చే అవకా శం ఉంది. విలే కరుల సమావేశంలోనే కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం ఈ అంశంపై చర్చించు కున్నట్లు, “కలెక్టర్ ఆదేశాల మేరకు కూల్చివేత జరిగితే సంబంధిత అధికారిక ప్రక్రియపై ప్రశ్న లు ఉండాలి కానీ, ఆధారాలు లేకుండా ఎమ్మె ల్యే గారిపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం?” అనే అభిప్రాయాలు వ్యక్తమైనట్లు సమాచారం. అయితే వ్యక్తుల మానసిక పరిస్థితి ని దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం కంటే, కూల్చివేతకు సంబంధించిన అధికా రిక పత్రాలు, ఆదేశాలు, వాస్తవాలను పరిశీలిం చడం ద్వారానే నిజానిజాలు తేల్చడం సముచిత మనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. మొ త్తంగా మన్నెంపల్లి గ్రామ పంచాయతీ భవనం కూల్చివేత వ్యవహారం రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా, అధికారిక రికార్డుల ఆధారంగా సత్యాన్వేషణ జరగాల్సిన అంశంగా మారింది. కొస మెరుపు ఎప్పటిలాగా తోలు తీస్తా, పండపెట్టి తొక్కుతా అనే కారు కూతలు ఈసారి వినపడలేదు అని పత్రికా మిత్రులు చెవులు కొరుక్కున్నారు

# సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కు అండగా పువ్వాడ మేమున్నామంటూ భరోసా



కాంగ్రెస్ నాయకుల బెదిరింపులతో ‘సొంత ఊరు విడిచి వెళ్తున్నా’ అంటూ పోస్ట్ పెట్టిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండగా నిలిచారు. ఎట్టిపరిస్థితుల్లోనూ కాంగ్రెస్ నేతలకు భయపడొద్దని, అన్యాయాన్ని ధైర్యంగా ప్రశ్నించాలని ఆయన సూచించారు. అతడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు పువ్వాడ.
అన్యాయాన్ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నేతల బెదిరింపులకు గురైన సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భరోసానిచ్చారు. ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ప్రశ్నించాలని సదరు వ్యక్తికి ఆయన సూచించారు. ఆదివారం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల సమక్షంలో ఆ ఇన్‌ఫ్లయెన్సర్‌కు తాను, గులాబీ పార్టీ అండగా ఉంటుందని పువ్వాడ వెల్లడించారు. విడిచి వెళ్తున్నా’ అంటూ పోస్ట్ పెట్టిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లయెన్సర్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండగా నిలిచారు. ఎట్టిపరిస్థితుల్లోనూ కాంగ్రెస్ నేతలకు భయపడొద్దని, అన్యాయాన్ని ధైర్యంగా ప్రశ్నించాలని ఆయన సూచించారు. అతడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు పువ్వాడ. అతడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు పువ్వాడ.
అన్యాయాన్ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నేతల బెదిరింపులకు గురైన సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భరోసానిచ్చారు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ప్రశ్నించాలని సదరు వ్యక్తికి ఆయన సూచించారు. ఏం జరిగిందంటేఇటీవల ఖమ్మం శ్రీనివాస నగర్‌లో పేదల ఇళ్లను కూల్చడాన్ని చూస్తూ ఉండలేక వీడియోలు తీసి ఇన్‌ఫ్లూయెన్సర్ తన సోషల్ మీడియాలో పెట్టాడు. ఆ పోస్ట్‌లు చూసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు అతడిని బెదిరించారు. దీంతో సొంత ఊరు వదిలేసి వెళ్లిపోతున్నాను అంటూ ఆవేదనతో సదరు ఇన్‌ఫ్లూయెన్సర్ వీడియో పోస్ట్ చేశాడు. అన్యాయాన్ని ప్రశ్నించిన అతడికి తాము అండగా ఉంటామని, భయపడకుండా ప్రశ్నించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధైర్యం చెప్పారు.

# ఊట్కూరి' ఆధ్వర్యంలో గణపతి పూజలు



- అన్నప్రసాదాల వితరణ

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో ఆదివారం గణనాథునికి ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లంతకుంట మండల ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు ఒగ్గు రమేష్, యాసతిరుపతి, సింగిరెడ్డి లక్ష్మి, ఎలుక అనిల్ కుమార్, లక్ష్మారెడ్డి, నవీన్ రెడ్డి, ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎలుక రామస్వామి, సోమారంపేట సర్పం చ్ కేతిరెడ్డి భారతి లక్ష్మారెడ్డి ,నాయకులు అంతగిరి వినయ్ కుమార్, తీగల పుష్పలత,సత్తయ్య, బంగారు ఆంజనేయులు, రంగు రజని, తదితరులు. పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య సర్పంచ్ సుజాతకు అంతిమ వీడ్కోలు

- పాడె మోసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి
- అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన ప్రజలు



శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత (40) అంత్యక్రియలు ఆదివారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆమె కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. సుజాత మృతి సమాచారం అందుకున్న విషయం తాడికల్ గ్రామం శోకసంద్రమైంది. సర్పంచ్ మృతి విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుటాహుటిన తాడికల్ గ్రామానికి చేరుకుని సుజాత పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ పతాకాన్ని పార్థివదేహంపై ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని సుజాత పాడెను మోశారు. వైకుంఠధామంలో నిర్వహించిన అంత్యక్రియల సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు కన్నీటితో కడపటి వీడ్కోలు పలికారు. సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి సుజాత చేసిన సేవలను పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆమె మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. సర్పంచ్ సుజాతకు వీడ్కోలు కలిపిన వారిలో పిసిసి సభ్యుడు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, తాడికల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి గద్దపాక, మెట్ పల్లి ఫ్యాక్స్ చైర్మన్ లు కీసర సంపత్, గోపగోని బసవయ్య గౌడ్, గాజుల మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, గొట్టే మధు,జనగాం రాజయ్య,ఆడెపు అజయ్, బండారు రమేష్,పులికృష్ణ, అంతగిరి వినయ్ కుమార్, సమ్మయ్య, పి.సంపత్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు,పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు

**మెట్ పల్లిలో :**శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు తల్లి కమల ప్రథమ వర్ధంతి కార్యక్ర మానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ హాజరయ్యారు. కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**మన్నెంపల్లిలో :**తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎల్. గౌడ్ మొదటి మాసిక సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఎస్.ఎల్. గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# అమెరికా వెళ్లబోతున్న ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కారణం ఇదే



అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం ఇంకా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకోనుంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ అమెరికా వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థ టెహ్రాన్ టైమ్స్, ఇస్లామిక్ రిపబ్లిక్‌కు చెందిన తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ పలు వివరాల్ని వెల్లడించింది. త్వరలో ఐక్యరాజ్యసమితి సాధారణ సర్వసభ్య సమావేశం (యూఎన్‌జీఏ) జరగనుంది. దీని కార్యాలయం అమెరికాలోని న్యూయార్క్‌లో ఉంది. ఈ సదస్సుకు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ హాజరు కానున్నారు. త్వరలోనే ఆయన అమెరికా వెళ్తారని మీడియా సంస్థలు వెల్లడించాయి. అయితే, పెజెష్కియాన్ హాజరయ్యే తేదీలను మాత్రం ఇంకా ప్రకటించలేదు. నిజానికి పెజెష్కియాన్ ప్రతి ఏడాది ఈ సమావేశం కోసం న్యూయార్క్ వెళ్తారు. ఇరాన్ తరఫున మాట్లాడుతారు. ఈసారి కూడా ఆయన సమావేశానికి హాజరు కావాలనుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఇరాన్ ఎదుర్కొంటున్న సంక్షోభం గురించి, అమెరికా చర్యల గురించి వివరించే అవకాశం ఉంది. ఇంకా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకోనుంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ అమెరికా వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థ టెహ్రాన్ టైమ్స్, ఇస్లామిక్ రిపబ్లిక్‌కు చెందిన తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ పలు వివరాల్ని వెల్లడించింది. త్వరలో ఐక్యరాజ్యసమితి సాధారణ సర్వసభ్య సమావేశం (యూఎన్‌జీఏ) జరగనుంది. దీని కార్యాలయం అమెరికాలోని న్యూయార్క్‌లో ఉంది.అయితే,అవకాశం ఉంది. ఇంకా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకోనుంది. పెజెష్కియాన్ హాజరయ్యే తేదీలను మాత్రం ఇంకా ప్రకటించలేదు. నిజానికి పెజెష్కియాన్ ప్రతి ఏడాది ఈ సమావేశం కోసం న్యూయార్క్ వెళ్తారు. ఇరాన్ తరఫున మాట్లాడుతారు. ఈసారి కూడా ఆయన సమావేశానికి హాజరు కావాలనుకుంటున్నారు. ఈ సదస్సుకు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ హాజరు కానున్నారు. త్వరలోనే ఆయన అమెరికా వెళ్తారని మీడియా సంస్థలు వెల్లడించాయి. అయితే, పెజెష్కియాన్ హాజరయ్యే తేదీలను మాత్రం ఇంకా ప్రకటించలేదు. నిజానికి పెజెష్కియాన్ ప్రతి ఏడాది ఈ సమావేశం కోసం న్యూయార్క్ వెళ్తారు. ఇరాన్ తరఫున మాట్లాడుతారు. ఇరాన్ యుద్ధం గురించి అంతర్జాతీయ సమాజా నికి వివరించాలనుకుంటున్నారు. ఇదే సమయం లో పలువురు ప్రపంచ నేతలను కూడా పెజెష్కియాన్ కలిసి చర్చలు జరుపుతారు. పెజెష్కియాన్ న్యూయార్క్ వెళ్లేటప్పుడు ఇరాన్‌కు చెందిన ఉన్నతాధికారులు, సైనికాధికారులు కూడా హాజరవుతారు. ఇప్పటికే పెజెష్కియాన్ సహా ఇరాన్ ప్రముఖులకు అమెరికా వీసాలు కూడా జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్-అమెరికా మధ్య గత ఫిబ్రవరి 28 నుంచి యుద్ధం జరుగుతోంది. దీంతో ఇరుదేశాల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పెజెష్కియాన్ అమెరికా పర్యటన ఆసక్తికరంగా మారింది.

# ఎర్రవల్లి శుద్ధీకరణపై ప్రజాజాగృతికి పాదయాత్ర

- దళిత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘటనలను అడ్డుకోవాలి డాక్టర్ కవ్వంపల్లి

ఎర్రవల్లి శుద్ధీకరణ ఘటనపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు దళితుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించనున్నట్లు టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాదయాత్రకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. దళితుల పట్ల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమైందని భావించిన అంటరానితనం వంటి ఘటనలు తెలంగాణలోనూ చోటుచేసుకోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఇలాంటి ఘటనలపై దళితులు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎర్రవల్లి శుద్ధీకరణ ఘటన దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పాదయాత్రలో ప్రతి పల్లె, ప్రతి దళితవాడకు వెళ్లి ఎర్రవల్లి ఘటనను ప్రజలకు వివరించి సామాజిక చైతన్యం కల్పిస్తామని తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన పూర్తి కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని డాక్టర్ కవ్వంపల్లి వెల్లడించారు.

**నెలాఖరులోగా ఎస్సీ సెల్ కమిటీలు పూర్తి చేయాలి:**
ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, ఇతర స్థాయిల్లో ఎస్సీ సెల్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని డాక్టర్ కవ్వంపల్లి ఆదేశించారు. కమిటీల ఏర్పాటులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కమిటీల ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా అధ్యక్షులకు స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా కమిటీలను ఏర్పాటు చేయని పక్షంలో సంబంధిత జిల్లా అధ్యక్షులను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్యాంక్రియాస్ క్యాన్సర్ ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి ముందుగానే ఎలా గుర్తించవచ్చు



ప్యాంక్రియాస్ (క్లోమం) శరీరంలో జీర్ణక్రియకు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అవసరమైన ఇన్సులిన్ వంటి హార్మోన్ల ఉత్పత్తికి కీలకమైన అవయవం. ఈ అవయవంలోని కణాలు అసాధారణంగా, నియంత్రణ లేకుండా పెరిగి కణితిగా మారినప్పుడు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ఏర్పడుతుంది. ఈ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం కొంత కష్టంగా ఉంటుంది. ఎందుకంటే దీని లక్షణాలు స్వల్పంగా ఉండడంతో పాటు సాధారణ ఆరోగ్య సమస్యలను పోలి ఉంటాయి. ఫలితంగా వ్యాధి నిర్ధారణ జరిగే సమయానికి అది మరింతగా అభివృద్ధి చెంది ఉండే అవకాశం ఉంటుంది. అందుకే శరీరంలో కనిపించే అసాధారణ మార్పులను నిర్లక్ష్యం చేయకుండా గమనించడం ముఖ్యం.
కారణం లేకుండా షుగర్ వస్తే..50 ఏళ్ల తర్వాత ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా కొత్తగా మధుమేహం రావడం ప్యాంక్రియాస్‌లో మార్పులకు సంకేతంగా ఉండే అవకాశం ఉంది. ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది కాబట్టి, అందులో పెరుగుతున్న కణితి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. అలాగే ఎలాంటి ఆహార నియంత్రణ లేదా వ్యాయామం చేయకుండానే బరువు తగ్గడం కూడా గమనించాల్సిన అంశమే. ప్యాంక్రియాస్ పనితీరు దెబ్బతింటే ఆహారంలోని పోషకాలు, ముఖ్యంగా కొవ్వులను శరీరం సరిగా జీర్ణించుకోలేదు. దీంతో మలంలో కూడా మార్పులు కనిపిస్తాయి. మలం లేత రంగులో ఉండటం, జిడ్డుగా కనిపించడం లేదా నీటిపై తేలడం వంటి లక్షణాలు జీర్ణక్రియలో సమస్యలను సూచిస్తాయి.వెన్ను మధ్య భాగంలో నొప్పి..ఎలాంటి గాయం లేకపోయినా మధ్య వెన్ను భాగంలో నొప్పి నిరంతరంగా ఉండడం మరో హెచ్చరిక సంకేతంగా చెబుతారు. ప్యాంక్రియాస్ జీర్ణాశయం వెనుక లోతుగా ఉండడం వల్ల అక్కడి సమస్యల కారణంగా నొప్పి వెన్ను వైపు వ్యాపించే అవకాశం ఉంటుంది. చర్మం లేదా కళ్ల తెల్లని భాగం పసుపు రంగులోకి మారడం, అంటే కామెర్లు రావడం కూడా ముఖ్యమైన లక్షణం. ప్యాంక్రియాస్‌లోని కణితి పిత్త వాహికను అడ్డుకుంటే శరీరంలో పిత్త పదార్థాలు పేరుకుపోయి కామెర్లు కనిపిస్తాయి. ముఖ్యంగా ప్యాంక్రియాస్ తల భాగంలో ఏర్పడే కణితుల్లో ఇది ప్రారంభ లక్షణంగా కనిపించే అవకాశం ఉంది. అయితే శరీరంలోని ఇతర భాగాల్లో ఏర్పడే కణితుల్లో ఈ లక్షణం ఆలస్యంగా కనిపిస్తుంది. ఆహారాల పట్ల విముఖత..ఇంతకుముందు ఎలాంటి ఇబ్బంది కలిగించని ఆహారాలపై అకస్మాత్తుగా అసహనం ఏర్పడడం, వికారంగా ఉండడం, ఆకలి తగ్గడం లేదా కొన్ని ఆహారాలపై అనూహ్యమైన విముఖత కలగడం కూడా నిరంతరంగా ఉంటే వైద్యుడిని సంప్రదించాల్సిన కారణం ఉంటుంది. అలాగే చర్మంపై ఎలాంటి సమస్య లేకపోయినా కారణం తెలియకుండా శరీరమంతా దురద రావడం కూడా పిత్త ప్రవాహంలో సమస్యలకు సంబంధించినదై ఉంటుంది. పిత్త వాహికలో అడ్డంకి ఏర్పడితే పిత్త లవణాలు రక్తంలో పేరుకుపోయి తీవ్రమైన దురదకు కారణమవుతాయి. అయితే ఈ లక్షణాలు కనిపించాయని మాత్రమే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ఉందని నిర్ధారించలేం. ఇతర అనేక ఆరోగ్య సమస్యల వల్ల కూడా ఇవి వస్తాయి. కానీ కారణం తెలియకుండా లక్షణాలు కొనసాగితే, ముఖ్యంగా ఒకేసారి అనేక లక్షణాలు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా వైద్య నిపుణులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

# పాలిటెక్నిక్ విలీనంపై యూటర్న్ విద్యార్థుల ఉద్యమంతో దిగొచ్చిన సర్కార్.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీనం ప్రతిపాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. జీవో 97ను నిరసిస్తూ విద్యార్థి లోకం నిర్వహించిన 37 రోజుల ఉద్యమంతో సర్కార్ దిగొచ్చింది. దాంతో, విలీనం నిర్ణయానికి బ్రేక్ పడింది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు విషయం కూడా ఇక్కడితో ముగిసినట్టే.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీనం కోసం జూలై 3వ తేదీన విడుదల చేసిన 97 జీవోపై విద్యార్థి, అధ్యాపకలోకం భగ్గుమనడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు అంశంపై కూడా తీవ్ర నిరసను వ్యక్తమవ్వడంతో.. కేకే కమిటీ పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక అందించింది. జీవో 97ను నిరసిస్తూ విద్యార్థి లోకం నిర్వహించిన 37 రోజుల ఉద్యమంతో సర్కార్ దిగొచ్చింది. దాంతో, విలీనం నిర్ణయానికి బ్రేక్ పడింది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు విషయం కూడా ఇక్కడితో ముగిసినట్టే. విద్యార్థి లోకం నిర్వహించిన 37 రోజుల ఉద్యమంతో సర్కార్ దిగొచ్చింది. దాంతో, విలీనం నిర్ణయానికి బ్రేక్ పడింది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు విషయం కూడా ఇక్కడితో ముగిసినట్టే.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలోదాంతో, పాలిటెక్నిక్ విలీనం ప్రతిపాదనపై సర్కార్ యూటర్న్ తీసుకుంది.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీనం కోసం జూలై 3వ తేదీన విడుదల చేసిన విద్యార్థి, అధ్యాపకలోకం భగ్గుమనడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది..స్కిల్ యూనివర్సిటీలో పాలిటె క్నిక్ విలీనం ప్రతిపాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు విషయం కూడా ఇక్కడితో ముగిసి నట్టే. విద్యార్థి లోకం నిర్వహించిన 37 రోజుల ఉద్యమంతో సర్కార్ దిగొచ్చింది. దాంతో, విలీనం నిర్ణయానికి బ్రేక్ పడింది. దాంతో, విలీనం నిర్ణయానికి బ్రేక్ పడింది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు విషయం కూడా ఇక్కడి తో ముగిసినట్టే. విద్యార్థి లోకం నిర్వహించిన 37 రోజుల ఉద్యమంతో సర్కార్ దిగొచ్చింది. దాంతో, వీలీనం నిర్ణయానికి బ్రేక్ పడింది.శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు అంశంపై కూడా తీవ్ర నిరసను వ్యక్తమవ్వడంతో.. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు విషయం కూడా ఇక్కడితో ముగిసినట్టే. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు అంశంపై కూడా తీవ్ర నిరసను వ్యక్తమవ్వడంతో.కాబట్టి పాత పద్ధతిలో నే డిప్లొమా విద్య.. సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కాలేజీల కొనసాగనున్నాయి. అలానే సాంకేతిక విద్యామండలి, ఏఐసీటీఈ విధానాలు యథాతథంగా ఉండనున్నాయి. దాంతో, 37 రోజుల విద్యార్థులు, అధ్యాపకుల పోరాటానికి ఫలితం దక్కింది.

# ఒకవైపు పేద విద్యార్థులకు అండ.. మరోవైపు అన్నదాన మహా యజ్ఞం

**- ఇలేగాంలో ప్రొఫెసర్ సాయినాథ్ ఉదారత**







**ముధోల్(భైంసా రూరల్), సెప్టెంబరు 20**
"ఉన్నత శిఖరాలను అధిరోహించినా.. పుట్టిన గడ్డను, పెంచిన సమాజాన్ని మరువకూడదు"అని నిరూపిస్తున్నారు భైంసా మండలం ఇలేగాం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావంతుడు ప్రొఫెసర్ డా.సాయినాథ్.ఉన్నత ఉద్యోగంలో స్థిరపడినప్పటికీ, తన మాతృభూమిపై ఉన్న మమకారంతో గత రెండేళ్లుగా ఆయన నిరంతరాయంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక యువతకు రోల్ మోడల్‌గా నిలిచారు.

**భక్తిభావంతో భారీ అన్నదానం**
స్థానిక హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఇలేగాం గ్రామంలో అత్యంత వైభవంగా భారీ అన్నదాన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ సాయినాథ్ ముఖ్య దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ లోకంలో ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే మిన్నయిన సేవ మరొకటి లేదు. పుట్టిన ఊరికి, ఇక్కడి భక్తులకు సేవ చేసుకునే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృతం" అని భావోద్వేగంగా పంచుకున్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**అక్షర దీపాలకు అండగా.. 90 మంది విద్యార్థులకు దుస్తుల పంపిణీ**
కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, గ్రామంలోని విద్యాభివృద్ధికి సైతం డా.సాయినాథ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు గాను, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 90 మంది విద్యార్థులకు తన సొంత డబ్బులతో ఉచితంగా టీ-షర్టును పంపిణీ చేశారు.ఈ విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీరం రాజమణి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పోశెట్టి,ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు పాల్గొని ప్రొఫెసర్ డా.సాయినాథ్ ఉదారతను కొనియాడారు.

**తండ్రికి ఘన సన్మానం -- ఊరంతా హర్షం**
ఇంతటి సంస్కారవంతమైన, సమాజ హితం కోరే కుమారుడిని అందించినందుకు గాను, ప్రొఫెసర్ డా.సాయినాథ్ తండ్రి నాగలింగం ను గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజ శ్రేయస్సు కోసం, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం కేటాయిస్తూ ప్రొఫెసర్ డాక్టర్ సాయినాథ్ చూపిస్తున్న చొరవను చూసి గ్రామస్తులు, హనుమాన్ గణేష్ మండలి సభ్యులు ఆయనపై అభినందనల జల్లు కురిపించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ఇలేగాం పరిసర ప్రాంతాల భక్తులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేశారు. సమాజ మార్పు కోసం తపించే ఇలాంటి విద్యావంతులు ప్రతి ఊరికీ ఒక్కరున్నా, పల్లెలు ప్రగతి పథంలో దూసుకుపోతాయనడంలో ఎలాంటి సందేహం లేదు!.

# 30 మంది లబ్ధిదారులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

**- వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ కూర వెంకట రాజిరెడ్డి**



**టేకుమట్ల.సెప్టెంబర్ 20**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 30 మంది లబ్ధిదారులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను గ్రామ సర్పంచ్ కూర వెంకట రాజిరెడ్డి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా కార్మికులకు అనేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.వివాహ కానుక,మాతృ ప్రయోజనం,ప్రమాద సహాయం,సహకార సహాయం,వైకల్య సహాయ పరికరాలు,సహజ మరణం సంభవించినప్పుడు అంత్యక్రియల ఖర్చులు, నైపుణ్య శిక్షణ,అభివృద్ధి శిక్షణ వంటి పలు ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులు,వివిధ రంగాలకు చెందిన కార్మికులు 18 నుంచి 59 సంవత్సరాల లోపు ఉన్నవారు లేబర్ ఇన్సూరెన్స్‌కు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.కార్మికులకు ఆర్థిక భద్రత,ఆరోగ్య భద్రత కల్పించడంలో ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి రాకేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింబా (కె) గ్రామంలో గణనాథునికి పూజలు నిర్వహించిన సర్పంచ్ గీతా -మహేందర్, వీడీసీ సభ్యులు..



**ముధోల్(కుంటాల), సెప్టెంబర్ 20**
మండలంలోని లింబా (కె) గ్రామం అన్ని రంగాల్లో సుభిక్షంగా విలసిల్లాలని, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మహా గణపతికి ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ గీత - మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి కమిటీ సభ్యులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.పూజా కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ (ఎణజ) చైర్మన్ సాయినాథ్, సభ్యులు శ్రీకాంత్, క్యాషియర్ సాయి నాథ్, ముత్యం రెడ్డి, జలపతి రెడ్డి (టీచర్), వార్డు మెంబర్ కట్కం మహేష్ మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

# నీటి గుంటలో పడి అక్కాచెల్లెళ్ల మృతి

- తండ్రితో పొలానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు..
- కాసిందేవిపేటలో హృదయవిదారక ఘటన
- 18 ఏళ్ల సమ్యాన్, నాలుగేళ్ల ఆసియా మృతి
- ఒకేసారి ఇద్దరు కుమార్తెలను కోల్పోయి

తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు





**ములుగు, సెప్టెంబర్ 20**
తండ్రితో కలిసి పొలానికి వెళ్లిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు నీటి గుంటలో పడి మృతి చెందిన విషాద ఘటన ములుగు మండలం కాసిందేవిపేటలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు మహమ్మద్ అంజాద్ పాషా కుమార్తెలు సమ్యాన్ (18), ఆసియా (4) ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.కుటుంబ సభ్యులతో కలిసి పత్తి చేనులో పురుగుల మందు పిచికారీ చేసేందుకు అంజాద్ పాషా వెళ్లగా, ఇద్దరు కుమార్తెలు కూడా ఆయన వెంట పొలానికి వెళ్లారు. తండ్రి పనిలో నిమగ్నమై ఉండగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో అక్కాచెల్లెళ్లు సమీపంలోని సాగునీటి నిల్వ కోసం తవ్విన ఫామ్‌పాండ్ వద్దకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కొద్దిసేపటి తర్వాత ఇద్దరూ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం పరిసరాల్లో వెతికారు. చివరకు నీటి గుంటలో మునిగిపోయినట్లు గుర్తించి బయటకు తీశారు. అప్పటికే ఇద్దరూ మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.ఇద్దరూ ఒకేసారి నీటిలో ఎలా పడ్డారన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఒకరు గుంటలో పడగా మరొకరు కాపాడే ప్రయత్నంలో ప్రమాదానికి గురయ్యారా? లేక ఇద్దరూ ప్రమాదవశాత్తు జారిపడ్డారా? అనే విషయం తేలాల్సి ఉంది.
ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలు ఒకేసారి ప్రాణాలు కోల్పోవడంతో కాసిందేవిపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనతో వ్యవసాయ భూముల్లోని ఫామ్‌పాండ్లు, నీటి గుంటల రక్షణ చర్యల అవసరం మరోసారి తెరపైకి వచ్చింది.

# ప్రగతినగర్‌లో ఘనంగా అన్నదానం

**- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో 500 మందికి పైగా భక్తులకు భోజనం**
**- సాగర్‌గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం**



**జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 20 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ప్రగతినగర్ రోడ్ నంబర్ 10లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏడో రోజు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాగర్‌గౌడ్ స్వగృహం వద్ద మధ్యాహ్నం 12 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు భీమయ్యగౌడ్, చంద్రమౌళి ప్రారంభించారు.సాగర్, సంధ్య, సాయి హేమంత్‌గౌడ్, సాయి మణికంఠగౌడ్, వినయ్‌కుమార్, రాజేందర్, రాకేష్, సారయ్య, శారద, రాజేష్‌గౌడ్, చందన, శ్యామ్, లక్ష్మి, రిషి, గౌతమి, శంకర్, పద్మ, ఈశ్వర్, సరిత, కళావతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 500 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, లక్ష్మి, అభిషేక్‌గౌడ్ సేవలు అందించారు.

# ఆర్టీసీ డిపోలో ఘనంగా గణనాథుడి నిమజ్జన మహోత్సవం

**ఏడు రోజుల ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జనానికి శ్రీకారం**
**గణపయ్యకు హారతిచ్చిన డిపో మేనేజర్ సాయన్న**
**సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 20**
ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఏడు రోజులుగా గణనాథుడికి నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్టీసీ అధికారులు, కార్మికులు ఆదివారం నిమజ్జన మహోత్సవానికి శ్రీకారం చుట్టారు.నిమజ్జనానికి ముందు డిపో మేనేజర్ సాయన్న గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర హారతి సమర్పించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. డిపో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ సాయన్న, ఎంఎఫ్ రాజేందర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని సాయన్న, రాజేందర్ ప్రారంభించారు.ఏడు రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుడికి ఆర్టీసీ సిబ్బంది భక్తిపూ ర్వకంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డిపో అధికారులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రజెండాకు మరణం లేదు




**ఆత్మకూరు/ అమరచింత, సెప్టెంబరు 20 :** బాధలు లేని సమాజ నిర్మా ణమే ఎర్రజెండా లక్ష్యమని, కమ్యూనిజానికి మరణమే లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వనపర్తి జిల్లా కార్యదర్శి విజయ రాములు సతీమణి సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అ లుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న విజ యరాములు జీవిత సహచరి జ్యోతి మరణం అత్యంత బాధాకరమన్నారు. ఆమెలేని లోటు తీర్చలేనిదని కమ్యూనిస్టు త్యాగాలకు చిరస్మర ణీయురాలని పేర్కొన్నారు.కమ్యూనిజం అజయమైనది: ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకమ్యూనిస్టుగా జీవించాలంటే ధైర్యం కావా లని కమ్యూనిస్టు శ్రేణులు విప్లవ సైనికులు గా దోపిడీ వర్గాలపై కవాతు నిర్వహించాల న్నారు. సభా ప్రాంగణంలో ఆయన ఆటపాట లతో సభా ప్రాంగణాన్ని ఉత్తేజింపజేశారు. క మ్యూనిస్టుల మరణానికి వెనుకాడరని, బడు గు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పో రాటాలు చేస్తూనే ఉంటారని, వారి మర ణాలు చరిత్రలో లిఖించబడుతాయని గుర్తు చేశారు.

# భారత్ వెస్టిండీస్ పోరుకు రెడీ.. ఫ్రీగా ఎక్కడ చూడాలంటే..?



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను టీమ్ ఇండియా 3-0 తేడాతో కైవసం చేసుకుంది. ఇప్పుడు స్వదేశంలో వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 17 మధ్య భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడనుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ సిరీస్‌కు సంబంధించిన వన్డే, టీ20 జట్లను ఇప్పటికే ప్రకటించింది. వెస్టిండీస్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డే ఈ నెల 27న త్రివేండ్రం వేదికగా జరగనుంది. రెండో వన్డే 30వ తేదీన గుహటిలో, చివరిదైన మూడో వన్డే చండీగఢ్‌లో జరగనుంది. ఈ వన్డే మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయి. ఎక్కువమంది చదివినది: ౧ఘ౨ ×అ౦ఋ: అందరికీ న్యాయం చేశారు.. కానీ, ఆ ఒక్కడినే ఎందుకు బలి చేశారు గంభీర్ జీ..!టీమిండియాపై హీరో.. మిగతా జట్లపై జీరో.. 6 ఇన్నింగ్స్‌ల్లో బౌల్ట్‌ఆ తర్వాత, టీ20 సిరీస్ అక్టోబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. తొలి టీ20 మ్యాచ్ లక్నో వేదికగా అక్టోబర్ 6న, రెండో టీ20 అక్టోబర్ 9న రాంచీలో, మూడో టీ20 అక్టోబర్ 11న ఇండోర్‌లో, నాలుగో టీ20 అక్టోబర్ 14న హైదరాబాద్‌లో, చివరిదైన ఐదో టీ20 అక్టోబర్ 17న బెంగళూరులో జరగనుంది. ఈ టీ20 మ్యాచ్‌లన్నీ రాత్రి 7:00 గంటలకు మొదలవుతాయి. ఈ మ్యాచ్‌లను టీవీలో స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో, ఓటీటీలో జియో హాట్‌స్టార్‌లో వీక్షించవచ్చు.

# ఆయన 12వేల పరుగులు చేసిన తోపేమో.. నా ముందు మాత్రం ఓ బచ్చా.. ఏకంగా 16 సార్లు షాకిచ్చా..



సౌతాఫ్రికాతరపున సుదీర్ఘకాలం పాటు అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన పేస్ దిగ్గజం డేల్ స్టెయిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో సుమారు ఏడు వందల వికెట్లను సాధించి అగ్రశ్రేణి బౌలర్‌గా నిలిచాడు. తన 15 ఏళ్ల ప్రయాణంలో ఎంతోమంది దిగ్గజ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన ఈ స్పీడ్ గన్, రిటైర్మెంట్ తరువాత ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మాజీ సహచర ఆటగాడు వెర్నాన్ ఫిలాండర్ తో మాట్లాడిన సందర్భంగా, ప్రస్తుత వయసులో కూడా తాను మళ్లీ బౌలింగ్ చేయడానికి ఇష్టపడే ఒక్కే ఒక్క బ్యాటర్ ఎవరనే ప్రశ్నకు ఆయన పాక్ మాజీ కెప్టెన్ మహ్మద్ హాఫీజ్ పేరును బదులిచ్చాడు. క్రికెట్ ప్రపంచంలో హాఫజ్ వర్సెస్ స్టెయిన్ పోరు ఒకానొక దశలో అత్యంత ఏకపక్షంగా సాగిందని చెప్పవచ్చు. డేల్ స్టెయిన్ బౌలింగ్‌లో హాఫీజ్ అనేకసార్లు ఇబ్బంది పడుతూ తక్కువ పరుగులకే వెనుదిరిగాడు. 2013లో జరిగిన సౌతాఫ్రికా పర్యటనలోనూ హాఫీజ్ వికెట్ పడినప్పుడు స్టెయిన్ మైదానంలో నవ్వుతూ కనిపించిన దృశ్యాలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. స్టెయిన్ వేసిన ప్రమాదకరమైన డెలివరీలను ఎదుర్కోవడంలో హాఫీజ్ తీవ్రంగా తంటాలు పడ్డారు. గణాంకాల ప్రకారం అన్ని ఫార్మాట్లలో కలిపి హాఫీజ్‌ను స్టెయిన్ 15 సార్లు ఔట్ చేయడం గమనార్హం. ఇందులో ఒక్క టెస్టు క్రికెట్‌లోనే 8సార్లు ఆయనను బోల్తా కొట్టించాడు. టీమిండియాపై హీరో.. మిగతా జట్లపై జీరో.. 6 ఇన్నింగ్స్‌ల్లో బౌల్ట్విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ మహ్మద్ హాఫీజ్ పాకిస్థాన్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకరిగా గుర్తింపు పొందాడు. 2007 ప్రారంభ టీ20 ప్రపంచకప్ ఫైనల్ చేరిన జట్టులో ఆయన కీలక సభ్యుడిగా ఉన్నాడు. అలాగే 2017లో ఇంగ్లండ్‌లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న పాక్ జట్టులోనూ తన వంతు పాత్ర పోషించాడు. టెస్టులు, వన్డేలు, టీ20లు అన్ని ఫార్మాట్లలో కలిపి ఆయన పన్నెండు వేలకు పైగా

# జియో హాట్‌స్టార్, సోనీ లివ్‌లో రాదు



భారత్ అలాగే ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. మొదటి మ్యాచ్ ముగిసిన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి రెండో టీ20 పోరుపై నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఇంట్లో కూర్చుని లైవ్‌లో చూడాలని భావించే అభిమానులకు ఎలాంటి ప్లాట్‌ఫారమ్‌ను ఆశ్రయించాలనే దానిపై స్పష్టత లేదు. ఎందుకంటే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ మ్యాచ్ ప్రసారం కావడం లేదు.

మ్యాచ్ వేదిక అలాగే సమయం

భారత్ -- ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య రెండో టీ20 పోరు నేడు అంటే సెప్టెంబర్ 15 తేదీన రాజధాని ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7.30గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. సరిగ్గా సాయంత్రం 7 గంటలకు టాస్ వేస్తారు. ఈ సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు ఢిల్లీ మైదానంలోనే జరగడం విశేషం. లైవ్ స్ట్రీమింగ్ ఎందులో వస్తుంది? ఈ మ్యాచ్‌ను వీక్షించడానికి ప్రయత్నించే క్రీడాభిమానులకు ప్రముఖ యాప్‌లైన జియో హాట్‌స్టార్ లేదా సోనీ లివ్‌లలో స్ట్రీమింగ్ లభించదు. దీనికి బదులుగా ఫ్యాన్ కోడ్ ప్లాట్‌ఫారమ్‌లో మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం కానుంది. మొబైల్, ల్యాప్‌టాప్ అలాగే ఇతర డిజిటల్ పరికరాల్లో మ్యాచ్ చూడాలనుకునే ప్రేక్షకులు ఫ్యాన్ కోడ్ యాప్ లేదా వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చు. టీవీలో ఏ ఛానెల్‌లో చూడవచ్చు? టెలివిజన్‌లో మ్యాచ్ చూడాలనుకునే వారి కోసం సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఏర్పాట్లు చేసింది. సోనీ స్పోర్ట్స్ టెన్ 5 హెచ్‌డీ అలాగే సోనీ స్పోర్ట్స్ టెన్ ఐదు ఎస్డీ ఛానెళ్ల ద్వారా టీవీ ప్రేక్షకులకు లైవ్ టెలికాస్ట్ అందుబాటులో ఉంటుంది. పెద్ద స్క్రీన్‌పై మ్యాచ్ ఆస్వాదించాలనుకునే వారు ఈ ఛానెళ్లను ఎంచుకోవచ్చు. సిరీస్ కైవసం చేసుకునే అవకాశంతొలి టీ20 మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టుపై ఘన విజయం సాధించిన భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు జరగబోయే రెండో మ్యాచ్‌లో కూడా గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని అయ్యర్ సేన పట్టుదలగా ఉంది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఈ మ్యాచ్‌లో పుంజుకుని సిరీస్‌ను సమం చేయాలని చూస్తోంది.

# పసిడి ప్రియులకు షాక్.. మళ్లీ ఆకాశాన్ని తాకుతున్న ధరలు..!



. ధరలు ఒక్కసారిగా పతనం

గోల్డ్ ప్రియులకు ఊరట కలిగింది. ధరలు మరోసారి డౌన్ అవుతున్నాయి. గత మూడు వారాలుగా పసిడి దిగొస్తోంది. పెళ్లిళ్ల సీజన్ కావడం, త్వరలో వినాయక చవితి, దసరా పండగలు రానున్న క్రమంలో గోల్డ్ రేట్లు పతనమమవుతుండటం కొనుగోలు చేయాలనుకునేవారికి ఉపశమనం కల్గిస్తోంది. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణం భయాల క్రమంలో ధరలు క్రాష్ అవుతున్నాయి. అయితే ఈ ధరల పతనం అనేది ఎన్ని రోజులు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేమని మార్కెట్ అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై స్పష్టత రావడం లేదు. దీంతో బంగారం ధరల్లో ఎప్పుడైనా మార్పులు జరగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు క్రాష్ అవ్వడంతో.. దేశీయంగా కూడా కుప్పవిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై కూలాయి. సెప్టెంబర్ 10వ తేదీన దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం. బంగారం ధరలు ఇవే..

-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,300 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా ఉంది. -హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,54,300గా ఉండగా.. 22 క్యారెట్లు చూస్తే రూ.1,41,440 వద్ద ట్రేడవుతోంది. -చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,54,300, 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా కొనసాగుతోంది. -దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,590గా ఉంది-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.1,54,300 వద్ద కొనసాగుతుడగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440 పలుకుతున్నాయి. వెండి రేట్లు ఇవే..వెండి ధరలు కూడా పతనమయ్యాయి. గత కొద్ది రోజులుగా స్దిరంగా కొనసాగుతున్న ధరలు.. గురువారం స్వల్పంగా తగ్గుముఖం పట్టావిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై యి. బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.2.50 లక్షలుగా ఉంది. -హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2,54,900 వద్ద ఉండగా.. నిన్న రూ.2.55 లక్షలు పలికాయి-చెన్నైలో కిలో సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది. -ఢిల్లీలో కేజీ వెండి రూ.2,49,900గా ప్రస్తుతం ఉండగా.. బుధవారం రూ.2.50 లక్షల వద్ద స్థిరపడింది

# రతన్ టాటా మరణం తర్వాత టాటా గ్రూప్‌లో ఈ సమస్యలు ఎందుకు వచ్చాయి?



దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక వ్యాపార సముదాయాలలో ఒకటైన టాటా గ్రూప్, నాయకత్వం, కార్పొరేట్ పాలన, టాటా సన్స్ భవిష్యత్తుకు సంబంధించి సవాళ్లను ఎదుర్కొంటోంది. దాని మాజీ ఛైర్మన్ రతన్ టాటా మరణం తర్వాత ఈ గ్రూప్ నిరంతరం వార్తలలో నిలుస్తోంది. అయితే దీనికి కారణం వ్యాపార సంక్షోభం లేదా పెద్ద వ్యాపార మార్పు కాదు. అసలు సమస్య కార్పొరేట్ పాలన, గ్రూప్‌పై నియంత్రణ. అక్టోబర్ 9, 2024న రతన్ టాటా మరణం తరువాత, టాటా ట్రస్ట్‌ల పగ్గాలు నోయెల్ టాటా చేతికి వెళ్లడంతో, నియంత్రణ అధికారంపై బోర్డులో పోరాటం మొదలైంది. రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్‌లో ఏమి మార్పు వచ్చింది?

రతన్ టాటా మరణం తర్వాత, టాటా గ్రూప్‌లో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇవి గ్రూప్ నాయకత్వంపైనా, టాటా ట్రస్ట్స్, టాటా సన్స్ మధ్య ఉన్న సంబంధంపైనా ప్రశ్నలను లేవనెత్తాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే.. రతన్ టాటా నిష్క్రమణ తర్వాత టాటా గ్రూప్‌లో ఏమి మారింది? దీనికి సమాధానం బహుశా ఏ ఫ్యాక్టరీలోనో, కారులోనో, లేదా స్టీల్ ప్లాంట్‌లోనో కాకుండా, ముంబైకి చెందిన టాటా సన్స్ అనే కంపెనీ బోర్డు రూమ్‌లో ఉండవచ్చు. ఈ కంపెనీ టాటా గ్రూప్‌లోని అతిపెద్ద కంపెనీలను నియంత్రిస్తున్నప్పటికీ, నేడు దాని భవిష్యత్తు గురించే అత్యధిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్ణయాధికారంరతన్ టాటా హయాంలో టాటా గ్రూప్ అతిపెద్ద బలం దాని ఐక్యతేనని నిపుణులు భావిస్తున్నారు. ఆయన మరణం టాటా పేరుపై తుది నిర్ణయం ఎవరిది అనే ప్రశ్నను మొదటిసారిగా బహిరంగంగా లేవనెత్తింది. నిజానికి రతన్ టాటా హయాంలో నాయకత్వం అంతిమ నైతిక, సంస్థాగత అధికారం చాలావరకు స్పష్టంగా ఉండేది. ఆయన మరణం ఇప్పుడు టాటా గ్రూప్ తుది దిశను ఎవరు నిర్ణయిస్తారు? అనే ప్రశ్నను లేవనెత్తింది. రతన్ టాటా మరం తర్వాత..

రతన్ టాటా మరణం, హోల్డింగ్ కంపెనీలో సుమారు 66% వాటాను కలిగి ఉన్న ధార్మిక ట్రస్టులకు, టాటా సన్స్‌కు మధ్య ఉన్న కీలకమైన సంబంధాన్ని తెంచేసింది. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ నాయకత్వ మార్పు సవాలును ఎదుర్కోగా, టాటా సన్స్ చంద్రశేఖరన్ పర్యవేక్షణలో తన కార్యకలాపాలను కొనసాగించింది. రెండు రోజుల తర్వాత రతన్ టాటా సవతి సోదరుడైన నోయల్ టాటా టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మార్పు సజావుగా సాగుతున్నట్లు కనిపించినప్పటికీ, అప్పటికే ఒక ముఖ్యమైన అడ్డంకి ఎదురైంది. టాటా సన్స్ నిబంధనలలో మార్పు కారణంగా, టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ ఏకకాలంలో టాటా సన్స్ ఛైర్మన్‌గా కొనసాగలేకపోయారు. అందువల్ల, నోయెల్ టాటా సన్స్‌కు డైరెక్టర్‌గా మారగా, చంద్రశే ఖరన్ హోల్డింగ్ కంపెనీ అధిపతిగా కొనసాగారు. 2024 చివరిలో లిస్టింగ్ ఒత్తిడి:

నాయకత్వ మార్పుతో పాటు, టాటా సన్స్ ఎదుర్కొంటున్న మరో సమస్య అది లిస్టెడ్ కాని కంపెనీగా ఉండటం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) టాటా సన్స్‌ను "అగ్రశ్రేణి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ" (చీదీఖీజ)గా వర్గీకరించింది. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం, అటువంటి కంపెనీలు వర్గీకరణ జరిగిన మూడు సంవత్సరాలలోపు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కావాల్సి ఉండగా, టాటా సన్స్‌కు సెప్టెంబర్ 2025ను గడువుగా నిర్ణయించారు. టాటా సన్స్ పబ్లిక్‌గా వెళ్లడానికి ఇష్టపడలేదు. లిస్టింగ్ నిబంధన నుండి వి కోరింది. కానీ ఆర్‌బిఐ ఇంకా అలాంటి మినహాయింపు

# గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు బిగ్ అప్‌డేట్..

ఈ పని చేయకపోతే సబ్సిడీ కట్!




న్యూఢిల్లీ: వంటగ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. సబ్సిడీతో కూడిన గృహ వినియోగ ౹ూా+ రీఫిల్‌లకు అక్టోబర్ 1, 2026 నుంచి బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ తప్పనిసరి కానుంది. సబ్సిడీ ప్రయోజనం సరైన కుటుంబాలకు మాత్రమే చేరేలా చూడటంతో పాటు, నకిలీ, డూప్లికేట్, అనర్హమైన కనెక్షన్లను తొలగించడం ఈ చర్య ప్రధాన ఉద్దేశ్యమని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటికే 89.9 శాతం మంది పూరిమంత్రిత్వ శాఖ తాజా సమాచారం ప్రకారం సెప్టెంబర్ 19 నాటికి 27.43 కోట్ల క్రియాశీల దేశీయ ౹ూా+ వినియోగదారులు, అంటే మొత్తం వినియోగదారుల్లో 89.9 శాతం మంది బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ పూర్తి చేశారు. ఇప్పటికే వెరిఫికేషన్ పూర్తి చేసిన వినియోగదారులు మళ్లీ ఎలాంటి ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం లేదు. ఇంకా ధృవీకరణ పూర్తి చేయని వినియోగదారులు అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ ధరకు రీఫిల్ బుక్ చేసుకునే ముందు బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది. ధృవీకరణ పూర్తయిన తర్వాత సబ్సిడీ రీఫిల్ బుకింగ్‌కు అర్హత లభిస్తుంది. ఎక్కడ వెరిఫికేషన్ చేసుకోవచ్చు? వినియోగదారులకు ప్రభుత్వం పలు మార్గాలను అందుబాటులో ఉంచింది. ౹ూా+ సిలిండర్ డెలివరీ సమయంలోనే డెలివరీ సిబ్బంది ద్వారా బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ చేయించుకోవచ్చు. అలాగే సంబంధిత ౹ూా+ డిస్ట్రిబ్యూటర్ షోరూమ్‌కు వెళ్లి కూడా పూర్తి చేయవచ్చు. ఇక ఇంటి నుంచే మొబైల్ యాప్ ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంది. ఇండేన్‌కు ×అ౦ఋఆూఅశ్రీ ాచీజు, భారత్‌గ్యాస్‌కు ౹వశ్రీశ్రీశీదీూజూ, ౹ూ గ్యాస్‌కు ౹ూ ౹ూశ్ యాప్‌లను ఉపయోగించవచ్చు. ౹ూా+ బయోమెట్రిక్ ధృవీకరణకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. వెరిఫికేషన్ చేయకపోతే ఏమవుతుంది? బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ పూర్తి చేయకూడదనుకునే లేదా చేయలేని వినియోగదారులు ౹ూా+ పొందడం మాత్రం కొనసాగించవచ్చు. అయితే వారికి సబ్సిడీ ధర వర్తించదు. వారు మార్కెట్ ధరకు ౹ూా+ రీఫిల్ పొందాల్సి ఉంటుంది. అలాంటి వినియోగదారులు తమకు కావాల్సిన సిలిండర్ ఎంపికను ాచీజల వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లు, వాట్సాప్ చాట్‌బాట్‌లు లేదా ×౮౦ూా ద్వారా తెలియజేయాల్సి ఉంటుంది. స్థానికంగా అందుబాటులో ఉన్న మేరకు 5 కేజీలు లేదా 10 కేజీల సిలిండర్లను ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఎందుకు ఈ కొత్త నిబంధన?

సబ్సిడీతో అందించే గృహ ౹ూా+ ఇతర అవసరాలకు మళ్లకుండా చూడటం, నకిలీ కనెక్షన్లను తొలగించడం, నిజమైన లబ్ధిదారులను గుర్తించడం ఈ కార్యక్రమం లక్ష్యాలుగా ప్రభుత్వం చెబుతోంది. గతంలో కూడా ఆధార్ ఆధారిత ధృవీకరణ, డూప్లికేట్ కనెక్షన్ల తొలగింపు వంటి చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం వెల్లడించింది. 2023 అక్టోబర్ నుంచే దేశవ్యాప్తంగా బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ాచీూ, వాట్సాప్ సందేశాలు, డిస్ట్రిబ్యూటర్లు, డెలివరీ సిబ్బంది, ప్రత్యేక శిబిరాలు, ×౮౦ూా వంటి పలు మార్గాలను ఉపయోగిస్తున్నాయి.

సబ్సిడీ కోసం వినియోగదారులు ఏం చేయాలి?

అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ ధరకు ౹ూా+ రీఫిల్ కావాలనుకునే అర్హులైన వినియోగదారులు ఇప్పటికే బయోమెట్రిక్ ఆధార్ వెరిఫికేషన్ పూర్తయిందో లేదో ముందుగానే నిర్ధారించుకోవడం మంచిది. పూర్తికాకపోతే డెలివరీ సమయంలో, డిస్ట్రిబ్యూటర్ వద్ద లేదా సంబంధిత ాచీజ యాప్ ద్వారా ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ౹ూా+ సంబంధిత సహాయం లేదా సందేహాల కోసం ప్రభుత్వం 1800 2333 555 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌ను



# వరుసగా వెయ్యి కోట్ల కలెక్షన్స్..

సాధారణంగా భారీ బడ్జెట్‌లతో తీసిన సినిమాలు తరచుగా బాక్సాఫీస్ వద్ద విఫలమవుతాయి. దీనికి ఉదాహరణ ఇటీవల విడుదలైన 'టాక్సిక్' సినిమా తీవ్ర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. సుమారు రూ. 500 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమైంది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన ఈ మూవీ నిరాశపరిచింది. ఆకట్టుకునే కథాంశాలున్న తక్కువ బడ్జెట్ చిత్రాలు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సౌత్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తుంది. 5 చిత్రాలలో నటించి, రూ. 1000 కోట్లు వసూలు చేసిన నటి గురించి మీకు తెలుసా? ఆమె మరెవరో కాదు మమితా బైజు. ఆమె ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటున్నాయి. ఆమె నటించిన విడుదలైన చిత్రాలు అభిమానుల నుండి మంచి స్పందనను అందుకుంటున్నాయిమమితా బైజు 2017లో విడుదలైన 'సర్వోపరి బాలక్కరన్' చిత్రంతో సినీ పరిశ్రమలో నటిగా అరంగేట్రం చేశారు. ఆమె మలయాళంలో అనేక చిత్రాలలో నటించినప్పటికీ, 'ప్రేమలు' చిత్రమే ఆమెకు మలయాళం దాటి ఇతర భాషలలోనూ మంచి పేరు తెచ్చిపెట్టింది. 'రెబెల్' సినిమా మమితకు తమిళ చిత్రసీమలో ప్రవేశం కల్పించినప్పటికీ, 'డ్యూడ్' ఆమెకు అద్భుతమైన అరంగేట్రాన్ని అందించింది. ధనుష్ నటించిన 'కర' చిత్రంలో ఆమె అద్భుతంగా నటించింది. ఆ సినిమా తర్వాత, ఆమె విజయ్ నటించిన 'జననాయకన్' చిత్రంలో నటించింది. ఆ తర్వాత, మమిత బైజు 'విశ్వనాథ్ అండ్ సన్స్' , 'బెత్లెహెం కుటుంబ యూనిట్' చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. బాక్సాఫీస్ వసూళ్ల పరంగా, మమిత నటించిన 'ప్రేమలు' రూ. 130 కోట్లు సంపాదించింది. 'డ్యూడ్' రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసింది. విజయ్ నటించిన 'జననాయకన్' రూ. 300 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ. 260 కోట్లు వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. నివిన్ పౌలీ నటించిన 'బెత్లెహెం కుటుంబ యూనిట్' రూ. 300 కోట్లు వసూలు చేసి మలయాళంలో రికార్డు సృష్టించింది.దీంతో మమితా బైజు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపాదించిన నటిగా గుర్తింపు పొందారు. ఆమె నటించిన చిత్రాలను అభిమానులు కనీస గ్యారెంటీగా ఆదరించారు. ఒక యువ నటిగా మమితా కేవలం మలయాళంలోనే కాకుండా తమిళంలో కూడా బిజీగా ఉండటం గమనార్హం.

# ఇంగ్లీష్ "రామాయణం"లో కీలక మార్పులు



భారతీయ సినీ చరిత్రలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న అద్భుత దృశ్యకావ్యం 'రామాయణం' నుంచి తాజా అప్ డేట్ వచ్చేసింది. ఈ ఎపిక్ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్ ఇప్పటికే సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో ఏకంగా 100 కోట్ల డిజిటల్ వ్యూస్ సాధించి ఆల్‌టైమ్ రికార్డులను బ్రేక్ చేసింది.అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'రామాయణం' సినిమాను భారతీయ ఇంకా అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం ఒక భారీ దృశ్యకావ్యంగా తెరకెక్కిస్తున్నారు. అయితే, అన్ని మార్కెట్లలోనూ ఈ చిత్రం ఒకేలా ఉండదని తెలుస్తోంది. 'రామాయణం' ఇంగ్లీష్ వెర్షన్ నిడివి, హిందీ వెర్షన్‌తో పోలిస్తే దాదాపు 30 నిమిషాలు తక్కువగా ఉంటుంది. హిందీ వెర్షన్‌తో పోలిస్తే అంతర్జాతీయ వెర్షన్ నిడివి 30 నిమిషాలు తక్కువగా ఉండనుంది. అలాగే, గ్లోబల్ ఆడియెన్స్ కోసం 'రామాయణం'లో కీలక మార్పులు చేస్తున్నారు! గ్లోబల్ ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని పాటలను పూర్తిగా తొలగించారు.అంతర్జాతీయ వెర్షన్ నిడివిని మరింత కుదించి, విదేశీ థియేటర్ ప్రేక్షకులకు తగినట్లుగా సినిమాలోని కొన్ని భాగాలను ట్రిమ్ చేయనున్నారు. దాంతో భారతీయ భాషల వెర్షన్ల కంటే పూర్తిగా భిన్నంగా ఉండనుంది. ప్రపంచ థియేటర్ ప్రేక్షకులకు మరింత దగ్గరైన ఫార్మాట్‌లో సినిమాను వారి ముందుకు తీసుకెళ్లాలని మేకర్స్ భావిస్తున్నారు. సినిమాను అంతర్జాతీయ మార్కెట్ల కోసం ప్రత్యేకంగా లోకలైజ్ చేస్తున్నారు. కేవలం సాధారణ డబ్బింగ్‌పై ఆధారపడకుండా, నటీనటుల హావభావాలు చెక్కుచెదరకుండా టెక్నాలజీని ఉపయోగించి ఇంగ్లీష్, స్పానిష్, జపనీస్ భాషల్లోకి అనువదిస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు. హిందీ సినిమాను కేవలం ఇంగ్లీషులోకి డబ్బింగ్ చేసి వదలకుండా, ప్రపంచ ఆడియెన్స్ కు తగినట్లుగా గ్లోబల్ వెర్షన్‌ను తీర్చిదిద్దుతున్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నారు. మొదటి భాగం 2026 నవంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు



# వరంగల్ ఎయిర్ పోర్టుకు పేర్లు చెప్పిన సందీప్ రెడ్డి వంగా..

వరంగల్ లో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయడం అనేది ఆ ప్రాంత వాసుల దశాబ్దాల కల. అయితే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే ఎయిర్ పోర్టుకు ఏ పేరు పెట్టాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల నుంచి సోషల్ మీడియా వేదికగా పలు సూచనలు కోరారు. ఈ క్రమంలోనే తాజాగా తమ దశాబ్దల కల నెరవేరిన సందర్భంగా వరంగల్ ప్రాంతానికి చెందిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సొంత పట్టణానికి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు సందీప్ రెడ్డి రెండు పేర్లను సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కు రుద్రమ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (=xూా), కాకతీయ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (ఖxూా) వంటి చారిత్రక పేర్లను సూచిస్తూ సందీప్ రెడ్డి వంగా వరుస ట్వీట్స్ చేశారు.ఆయన సూచనకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి 'దట్స్ ది స్పిరిట్..' అంటూ ఎక్స్(ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. సీఎం స్పందన పట్ల సంతోషాన్ని తెలియజేస్తూ తను ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందిస్తున్న "స్పిరిట్" సినిమాలో దట్స్ ది స్పిరిట్ అనే డైలాగ్ ను రాశానని, అదే మాట సీఎం రేవంత్ రెడ్డి గారి దగ్గర నుంచి రావడం ఆనందంగా ఉందని సందీప్ రెడ్డి వంగా పేర్కొన్నారు. సందీప్ రెడ్డి వంగా, సీఎం రేవంత్ రెడ్డి మధ్య సోషల్ మీడియా ద్వారా జరిగిన ఈ సంభాషణ నెటిజన్స్ దృష్టిని బాగా ఆకర్షిస్తోంది.

దీప్ రెడ్డి సినిమాల విషయానికి వస్తే.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూపొందిస్తున్న లేటేస్ట్ మూవీ స్పిరిట్. భారీ అంచనాల మధ్య తెరకెక్కిస్తున్న ఈ మూవీలో త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటిస్తుంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.

# నాని పాత్రకు జడలు పెట్టడానికి కారణం అదే




న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.శ్రీకాంత్ గారు.. ఈ కథకు స్ఫూర్తి ఏమిటి?-ఈ కథకు నిజ జీవిత సంఘటన, కొన్ని పాత్రలు, అలాగే ఫిక్షన్.. ఈ మూడు ఉన్నాయి.-మా అమ్మగారు ఆడపిల్ల పుడితే బాగుంటుందని భావించారు. కానీ పుట్టలేదు. నాకే జడలు వేసి, గౌన్ వేసి పెంచారు. నా రెండో క్లాస్ వరకు నాకు జడలు ఉండేవి. జడలు అక్కడి నుంచి తీసుకున్నాను. దీని వెనుక కూడా చాలా ఎమోషన్ ఉంటుంది.-- ఇందులో ఉండే రెవల్యూషన్, ఆ పాత్రలను నేను పుట్టి పెరిగిన గోదావరిఖని ప్రాంతం నుంచి స్ఫూర్తి పొందినవి. ఆదిలాబాద్, గోదావరిఖని ప్రాంతాల మధ్యలో జరిగిన సంఘటనలు తీసుకున్నాను. నేను సికింద్రాబాద్ రైల్వే క్వార్టర్స్‌లో ఉన్నాను. ఆ పక్కన ఉండే బస్తీలో జరిగే కథలాగా డిజైన్ చేశాను. మా ఊర్లో నేను చూసిన సంఘటనలన్నీ మళ్లీ ఇక్కడ నాకు కనెక్ట్ అయ్యాయి.-'దసరా'ని ఒక మంచి డ్రామాగా చేయాలనేది నా ఉద్దేశం. కాకపోతే ప్రమోషనల్ కంటెంట్ చూసి అదొక 'కేజీఎఫ్'లా చాలా మాస్‌గా ఉంటుందని అనుకున్నారు. థియేటర్‌లోకి వెళ్లి చూసిన తర్వాత ప్యూర్ డ్రామా ఉంది. ఆ విషయంలో కొంచెం డిసప్పాయింట్ అయ్యారని నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. కాకపోతే రెండు రోజుల తర్వాత దానికి ట్యూన్ అయిపోయారు. సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యింది. రికార్డ్స్ వచ్చాయి.-కాకపోతే అప్పుడు ఆడియన్స్ కోరుకునేది తీస్తే అది కమర్షియల్‌గా హై ఫీల్ అవుతారు కదా అని అనిపించి, అలా నాని గారి దగ్గరికి వెళ్లి ఈ ఆలోచన చెప్పాను. ఆడియన్స్ కోరుకునేది ఇవ్వాలని ఉద్దేశంతో ఇప్పుడు 'ప్యారడైజ్' తీసుకొస్తున్నాం.

# నేను ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశా




టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ రీఎంట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే మనోజ్ విలన్ గా చేసిన మిరాయ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న దాదాలోనూ మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది .ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా దాదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా యాంకర్ గానూ అవతారమెత్తాడు మనోజ్. కార్తీ హీరోగా నటించిన 'సర్దార్ 2' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు ప్రమోషన్స్ లో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కూడా భాగమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీ, ఎస్.జె సూర్యలతో స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు మనోజ్ . ఇదేక్రమంలో కార్తీ సోదరుడు సూర్యతో తనకున్న అనుబంధాన్ని మంచు మనోజ్ షేర్ చేసుకున్నారు."నేను సూర్య అన్నని చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. నేను 9వ తరగతి వరకూ చెన్నైలో చదువుకున్నా. పదో తరగతి నుంచి తిరుపతిలో చదివా. కాలేజ్

# ఆ హీరోయిన్ నాకు నటనలో పోటీగా ఉండేది.. ఆమెలో ఫైర్ ఉంటుంది.. హీరో శ్రీకాంత్



టాలీవుడ్ హీరో శ్రీకాంత్ మేక తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రేమకు నిర్వచనం అడిగినప్పుడు, ఆయన ఒకరికొకరు అండర్‌స్టాండింగ్, నమ్మకమే ముఖ్యమని చెప్పారు. తన భార్య ఊహతో ప్రేమ వివాహం గురించి మాట్లాడుతూ, ఆమె అందం, హీరోయిన్ హోదా, సంపద వంటి వాటికి ఆకర్షితుడిని కాలేదని స్పష్టం చేశారు. కట్నం లేదా ఆస్తుల గురించి తాను ఆలోచించలేదని, తన భార్య మెంటాలిటీ, సాఫ్ట్ నేచర్ నచ్చే తాను ఆమెను ప్రేమించానని అన్నారు. ఊహతో కలిసి నాలుగు సినిమాల్లో నటించడం వల్ల ఆమెను మరింత దగ్గరగా అర్థం చేసుకోగలిగానని తెలిపారు. శ్రీకాంత్ తన వంటల సరదాల గురించి కూడా ముచ్చటించారు. ఇంట్లో వంటగదిలోకి వెళ్లడం అరుదుగా ఉన్నప్పటికీ, స్నేహితులతో కలిసి కర్ణాటకలోని తన స్వస్థలం గంగావతిలో ఉన్న ఇంట్లో వంట కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. అప్పుడప్పుడు తన భార్య ఊహకు ఫోన్ చేసి పప్పుచారు, చికెన్ వంటి వంటకాల రెసిపీలు అడిగి చేసుకుంటానని వెల్లడించారు. వంటలో చేసిన ఒక విఫల ప్రయోగాన్ని గుర్తు చేసుకుంటూ, చికెన్‌లో వైన్ బదులు బకాడీ రమ్ వేయడం వల్ల వంట పాడుచేసుకున్నానని నవ్వుతూ చెప్పారు. ఆ వంట కంపు కంపుగా మారి, ఇంటి నిండా ఆ వాసన వచ్చేసిందని, అదొక చేదు అనుభవమని పేర్కొన్నారు.తనకు ఇష్టమైన దర్శకుల గురించి మాట్లాడుతూ, కె. రాఘవేంద్ర రావు, ఈ.వి.వి., ఎస్.వి. కృష్ణారెడ్డి, కృష్ణవంశీ, విశ్వనాథ్ వంటి దిగ్గజ దర్శకుల పేర్లను ప్రస్తావించారు. వీరందరూ ఇష్టమే అయినా,

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com